
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176
epaper : https://varthaprabha.com
సమగ్ర వార్తా దినపత్రిక
Circulated Telangana & Andhra Pradesh States

సంపుటి : 24 | సంచిక : 51 | ది.22-4-2025 | విజయవాడ | మంగళవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


## ఏపీ టెన్త్ ఫలితాల విడుదల డేట్ ఫిక్స్



**అమరావతి,ఏప్రిల్ 21 (వార్తాప్రభ) :** ఏపీలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాల విడుదల తేదీ ఫిక్స్ అయింది. రిజల్ట్స్ ఈ నెల 23న (బుధవారం) ఉ. 10 గంటలకు విడుదల చేయబోతున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఈ ఏడాది 6,19,275 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. మూల్యాంకనం ఏప్రిల్ 15 నాటికి ఈ ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేసినట్లు తెలుస్తోంది. ఈ పరీక్షకు హాజరైన విద్యార్థులు అధికారిక వెబ్సైట్ https://bse.ap.gov.in/ ద్వారా లేదా వాట్సాప్ మన మిత్ర (9552300009) ద్వారా ఫలితాలు చెక్ చేసుకోవచ్చు.

## జిల్లా జడ్జీల బదిలీలు, నియామకాలు

**అమరావతి,ఏప్రిల్ 21 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పలు జిల్లాలలోని జిల్లా న్యాయమూర్తులను బదిలీలు, నియామకాలలో హైకోర్టు రిజిస్ట్రార్ (విజిలెన్స్) ఇటీవల జారీ చేసిన ఉత్తర్వులలో కొద్దిగా మార్పు చేస్తూ పలువురు జిల్లా జడ్జీలను బదిలీ చేస్తూ ఈ నెల 17న మరో ఉత్తర్వు జారీ చేశారు. ఆ ఉత్తర్వులలో విజయవాడలోని 12వ అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జిగా పనిచేస్తూ పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరు 1వ అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు జడ్జిగా బదిలీ అయిన శ్రీ పి. భాస్కర్ రావును విజయవాడలోనే ఏసీబీ కోర్టు మరియు 3వ అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు జడ్జిగా నియమించారు. పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలోని 3వ అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు జడ్జిగా పనిచేస్తున్న శ్రీ ఎం.ఎ. సోమశేఖర్‌ను నెల్లూరులోని 8వ అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు జడ్జి మరియు మహిళల కేసులకు సంబంధించిన ప్రత్యేక కోర్టు న్యాయమూర్తిగా బదిలీ చేశారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న శ్రీమతి జి. గీతను నెల్లూరులోనే 1వ అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు జడ్జిగా నియమించారు. కృష్ణా జిల్లా విజయవాడలో ఏసీబీ కేసుల కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి మరియు 3వ అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు జడ్జిగా పనిచేస్తున్న శ్రీ జి. భూపాల్ రెడ్డిని కృష్ణా జిల్లా విజయవాడలోనే కమర్షియల్ డిస్ప్యూట్స్ ప్రత్యేక కోర్టు న్యాయమూర్తిగా నియమించారు. అక్కడ పనిచేస్తున్న శ్రీ ఈడు శ్రీనివాసరావును పశ్చిమ గోదావరి జిల్లా ఫ్యామిలీ కోర్టు మరియు 7వ అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు జడ్జిగా బదిలీ చేశారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న డా. ఎ. రామ కృష్ణంరాజును పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరులో ప్రస్తుతం ఖాళీగా ఉన్న 1వ అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు జడ్జిగా నియమించారు. తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో 5వ అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు జడ్జిగా పనిచేస్తూ విశాఖపట్నం 12వ అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు జడ్జిగా బదిలీ అయిన శ్రీ దబ్బీరు విజయ్ గౌతమ్‌ను విశాఖపట్నంలోనే ప్రస్తుతం ఖాళీగా ఉన్న కమర్షియల్ డిస్ప్యూట్స్ ప్రత్యేక కోర్టు న్యాయమూర్తిగా నియమిస్తూ హైకోర్టు రిజిస్ట్రార్ (విజిలెన్స్) ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీ అయిన న్యాయమూర్తులలో శ్రీ ఎం.ఎ. సోమశేఖర్, శ్రీ వై. శ్రీనివాసరావులు తప్ప బదిలీ అయిన మిగతా న్యాయమూర్తులు అందరూ వెంటనే పనిచేస్తున్న కోర్టుల నుండి రిలీవ్ అయ్యి కొత్త పోస్టులలో జాయిన్ అవ్వాలని, న్యాయమూర్తులు శ్రీ ఎం.ఎ. సోమశేఖర్, శ్రీ వై. శ్రీనివాసరావులు ఈ నెల 30వ తేదీలోగా తమ పనిచేస్తున్న కోర్టుల నుండి రిలీవ్ అయ్యి కొత్త పోస్టులలో జాయిన్ అవ్వాలని హైకోర్టు రిజిస్ట్రార్ (విజిలెన్స్) తమ ఉత్తర్వులలో పేర్కొన్నారు.

# మే 2న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అమరావతి రాక

## విజయవంతానికి కట్టుదిట్టమైన ఏర్పాట్లు...





**విజయవాడ,ఏప్రిల్ 21 (వార్తాప్రభ) :** మే 2న ప్రధానమంత్రి నరేంద్ర మోడి అమరావతి రాజధాని పనుల పునః ప్రారంభించేందుకు రానున్న నేపథ్యంలో అందుకు సంబంధించిన ఏర్పాట్లపై సోమవారం విజయవాడలోని జలవనరుల శాఖ రైతు శిక్షణా కేంద్రంలో మంత్రుల బృందం సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించింది. ఈసందర్భంగా రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడి కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు పూర్తి సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమానికి వచ్చే వారందరికీ ఎలాంటి అసౌకర్యం కలగని రీతిలో ముఖ్యంగా ఆహారం,తాగునీరు వంటి వసతుల కల్పనలో ఎంత మాత్రం రాజీ పడరాదని అధికారులకు స్పష్టం చేశారు. ప్రధాని సభా ప్రాంగణానికి చేరుకునే రహదారులను మెరుగుపరచాలని మంత్రి కేశవ్ అధికారులకు స్పష్టం చేశారు. రాష్ట్ర మున్సిపల్ పరిపాలన శాఖ మంత్రి పి.నారాయణ మాట్లాడుతూ ప్రధాని పర్యటన రోజు ఎక్కడా ట్రాఫిక్ జామ్ లేకుండా చూడాలని పోలీస్ తదితర శాఖల అధికారులను ఆదేశించారు.ప్రధాని సభకు వచ్చే సామాన్య ప్రజలకు ఎక్కడా ఎలాంటి అసౌకర్యం కలగని రీతిలో తాగునీరు, ఆహారం వంటి సౌకర్యాలు కల్పించడంలో ఏమాత్రం రాజీ పడవద్దని స్పష్టం చేశారు. వరకూ చాలా గ్రామీణ రహదారులై ఉన్నందున ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు.గతంలో చిలకలూరిపేట,విశాఖపట్నం లలో ప్రధాని పర్యటన సందర్భంగా జరిగిన చిన్న చిన్న పొరపాట్లు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖామాత్యులు నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ ప్రధాని సభను విజయవంతం చేసేందుకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని చెప్పారు. ఈసమావేశంలో ప్రభుత్వ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ మాట్లాడుతూ టెంటటివ్ కార్యక్రమం ప్రకారం మే 2వ తేది మధ్యాహ్నం 3గం.లకు ప్రధానమంత్రి నరేంద్ర మోడి గన్నవరం విమానాశ్రయానికి చేరుకుంటారని అక్కడ నుండి హెలికాప్టర్లో రాష్ట్ర సచివాలయం సమీపంలోని హెలీఫ్యాడ్ కు చేరుకుని అక్కడ నుండి రోడ్డు షో ద్వారా సచివాలయం వెనుక వైపున గల ప్రధాన వేదిక వద్దకు చేరుకుంటారని తెలిపారు. ఈకార్యమానికి సంబంధించి విధులు కేటాయించిన అధికారులు వారి టీంలతో కలిసి ఆయా పనులు సక్రమంగా జరిగేలా చూసుకోవాలని చెప్పారు. ఈకార్యక్రమానికి సంబంధించి ఏర్పాట్లు ఇతర ఏవిధమైన సమస్యలున్నా నోడలు అధికారి వీరపాండ్యన్ తో సమన్వయం చేసుకుని వాటిని పరిష్కరించుకోవాలని చెప్పారు. ప్రధానమంత్రి కార్యక్రమాల పర్యవేక్షణ నోడలు అధికారి వీరపాండ్యన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రధాని పర్యటన ఏర్పాట్లను వివరిస్తూ టెంటటివివ్ కార్యక్రమం ప్రకారం మే 2వ తేది మధ్యాహ్నం 3గం.లకు ప్రధాన మంత్రి గన్నవరం విమానాశ్రయానికి చేరుకుంటారని వివరించారు. తదుపరి హెలికాప్టర్లో రాష్ట్ర సచివాలయం వద్ద గల హెలీఫ్యాడ్ కు 3.20గం.లకు చేరుకుంటారని తెలిపారు. అనంతరం అక్కడ నుండి ప్రధాన వేదిక వరకు సుమారు 1.2 కి.మీల పొడవునా రోడ్డు షో నిర్వహిస్తారని వివరించారు.రోడ్డుషోలో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని స్వాగతం పలికేలా ఏర్పాట్లు చేస్తున్నట్టు చెప్పారు.అంతేగాక సాంస్కృతిక బృందాల ప్రదర్శన ద్వారా స్వాగతం పలుకుతారని పేర్కొన్నారు.3.35గం.లకు సభా వేదిక వద్ద ఏర్పాటు చేసిన అమరావతి ఫెవిలియన్ కు చేరుకుంటారని తదుపరి 3.45గం.లకు కార్యక్రమాలు ప్రారంభం అవుతాయని వివరించారు. సాయంత్రం 5గం.ల ప్రాంతంలో ప్రధాని హెలీఫ్యాడ్ కు చేరుకుని హెలికాప్టర్లో గన్నవరం విమానాశ్రయానికి చేరుకుని విమానంలో బయలుదేరి వెళతారని అన్నారు.మొత్తం మీద సుమారు రెండు గంటల పాటు సాగే ప్రధాని పర్యటనను విజయవంతంగా నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్టు చెప్పారు.

**ప్రధాని పర్యటనకు సంబంధించి 10 పార్కింగ్..** స్థలాలను ఏర్పాటు చేసి అక్కడ తాగునీరు తదితర ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు.వివిఐపిలకు కరకట్ట, సీడ్ యాక్సిస్ రోడ్లను ప్రత్యేకంగా కేటాయించడం జరుగుతుందని తెలిపారు. అంతేగాక సామాన్య ప్రజలు సభా ప్రాంగణానికి చేరుకునేందుకు వీలుగా విజయవాడ నుండి మరో రెండు రూట్లు,గుంటూరు నుండి నాలుగు రూట్లను, మరికొన్ని తాత్కాలిక రూట్లను కూడా ట్రాఫిక్ కు అంతరాయాలు లేని విధంగా తీర్చిదిద్దనున్నట్టు పేర్కొన్నారు.ఆయా రోడ్లన్నీ పాట్ హెూల్ ఫ్రీ రోడ్లుగా తీర్చి దిద్దాలని ఆర్ అండ్బి అధికారులకు సూచించారు. ఆయా రోడ్లపై గల వివిధ బాటిల్ నెక్స్ ను సరి చేయాలని చెప్పారు.వివిధ జిల్లాల నుండి సభకు తీసుకువచ్చే వారందరికీ అల్పాహారం,తాగునీరు, మజ్జిగ,పండ్లు,భోజనం వంటివి పంపిణీ చేయాలని సంబంధిత ఇన్చార్జులకు సూచించారు.ఈవిషయంలో రాజీ పడవద్దని ఎక్కడా ఫిర్యాదులు రాకుండా చుసుకోవాలన్నారు. ఈనెల 29 సాయంత్రానికి మొత్తం ఏర్పాట్లన్నీ పూర్తి చేయాలని ఆయా అధికారులకు చెప్పారు.30వ తేదీన రిహార్సల్ ఉంటుందని, తదుపరి ఎస్పిజి రిహార్సల్స్ ఉంటాయని తెలిపారు. ఏర్పాట్లకు సంబంధించి ఆయా అధికారులకు కేటాయించిన పనులను వారి బృందాలతో సక్రమంగా జరిగేలా చూసుకోవాలని ప్రతి రోజు పర్యటించి పనులు సక్రమంగా జరిగేలా చూడాలని చెప్పారు. అంతేగాక ఏర్పాట్లకు సంబంధించి ప్రతి రోజు సా.4గం.లకు డైలీ నివేదికను సమర్పించాలని వీరపాండ్యన్ చెప్పారు. ఈసమావేశంలో జిఏడి ముఖ్య కార్యదర్శి ముకేశ్ కుమార్ మీనా,ఎంఏయుడి ముఖ్య కార్యదర్శి ఎస్.సురేశ్ కుమార్, సిఆర్డిఏ కమీషనర్ కె.కన్నబాబు,అదనపు పోలీసు డైరెక్టర్ జనరల్ మదుసూధన్ రెడ్డి,ఎన్టిఆర్,కృష్ణా,గుంటూరు జిల్లాల కలెక్టర్లు లక్ష్మిష, బాలాజీ,నాగలక్ష్మి,వివిధ శాఖల అధికారులు,పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి వర్సెస్ ఎమ్మెల్యే..

## ఏడాది కాకుండానే ఏం.ఎల్. ఏ లు రోడ్డెక్కిపోయారు!




**విజయవాడ,ఏప్రిల్ 21 (వార్తాప్రభ) :** కూటమిలో కుమ్ములాటలు మొదలయ్యాయి. మూడు పార్టీల భాగస్వామ్యంతో ఏర్పడిన చంద్రబాబు 4.0 ప్రభుత్వంలో మిత్రపక్షాలతోనే కాదు సొంత పార్టీల్లోనూ నేతల మధ్య ఆధిపత్య పోరు పెరిగిపోతోంది. అందరినీ ఓ కంట కనిపెడుతున్నానని ముఖ్యమంత్రి చంద్రబాబు చెబుతున్నా, మంత్రులు, ఎమ్మెల్యేలు మాత్రం పట్టించుకోవడం లేదు. ఒకరి నియోజకవర్గంలో మరొకరు తలదూర్చుతున్నారనే కారణంతో రోడ్డెక్కడానికి కూడా సిద్ధమైపోతున్నారు. గత కొంత కాలంగా ఉమ్మడి క్రిష్ణా జిల్లాలోని గన్నవరం, నూజివీడు నియోజకవర్గాల్లో టీడీపీ పరిస్థితి చర్చనీయాంశమవుతోంది. నూజివీడు నియోజకవర్గం నుంచి మంత్రి కొలుసు పార్థసారథి ప్రాతినిధ్యం వహిస్తుండగా, గన్నవరం నుంచి ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకటరావు ఎమ్మెల్యేగా ఉన్నారు. ఇప్పటికే సొంత నియోజకవర్గంలో నేతలతో కయ్యానికి కాలు దువ్వుతున్నారని విమర్శలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యే యార్లగడ్డ.. తాజాగా మంత్రి కొలుసు పార్థసారథితోనూ వివాదానికి సై అంటున్నారని టాక్ వినిపిస్తోంది. రెండు రోజుల క్రితం (ఏప్రిల్ 18) మంత్రి కొలుసు పుట్టిన రోజు సందర్భంగా ఆయన అభిమానులు గన్నవరంలో ప్లెక్సీలు ఏర్పాటు చేశారు. అయితే వీటిని కొందరు గుర్తు తెలియని వ్యక్తులు చించేశారు. దీనికి కారణం ఎమ్మెల్యే యార్లగడ్డ అనుచరులే అంటూ మంత్రి అభిమానులు ఆరోపిస్తున్నారు. కొద్ది రోజులుగా మంత్రి పార్థసారథితో ఎమ్మెల్యే యార్లగడ్డకు పొసగడం లేదని చెబుతున్నారు.ఏం.ఎల్.ఏ. మంత్రి నియోజకవర్గంలోని అక్రమ మైనింగు చేస్తున్నారని, రోజూ వందలాది వాహనాలు తన నియోజకవర్గం మీదుగా వస్తూ ట్రాఫిక్ ఇబ్బంది కలిగిస్తున్నాయని ఎమ్మెల్యే యార్లగడ్డ మూడు నెలల క్రితం ఆరోపించారు. దీనిపై మంత్రి పార్థసారథి కలగజేసుకున్నారు. అబద్ధ సమాచారం, అవగాహన లోపంతో ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ ఆరోపణలు చేస్తున్నారని మంత్రి సుతి మెత్తగానే పేర్కొన్నారు. దీంతో ఈ ఇద్దరి మధ్య గ్యాప్ ఉందని ప్రచారమైంది. దీనికి కొనసాగింపుగా తాజాగా ప్లెక్సీలు చించివేత జరిగిందని విమర్శలు చేస్తున్నారు మంత్రి అనుచరులు. ఈ పరిణామాలపై టీడీపీ కేడర్ ఆందోళన వ్యక్తం చేస్తోంది. పార్టీలో ఇద్దరు ప్రముఖ నేతలు పరస్పరం ఆరోపణలు చేసుకోవడం కరెక్టు కాదని, ఎన్నికలు జరిగి ఏడాది కాకుండా ఈ కుమ్ములాటలేంటని కార్యకర్తలు మండిపడుతున్నారు. అధిష్టానం జోక్యం చేసుకుని పరిస్థితి చక్కదిద్దాల్సిన అవసరం ఉందని సూచిస్తున్నారు. టీడీపీకి ప్రతిష్ఠాత్మకమైన గన్నవరం నియోజకవర్గంలో విభేదాలు ఉన్నాయనే ప్రచారం మంచిది కాదని అంటున్నారు.

# ఏపీలో ఈ ఎమ్మెల్యేల గప్‌చుప్..!



**విజయవాడ,ఏప్రిల్ 21 (వార్తాప్రభ) :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని 164 నియోజకవర్గాల్లో కూటమి పార్టీలకు చెందిన ఎమ్మెల్యేలు ఉన్నారు. ప్రజల సమస్యల పై వారు ప్రస్తావించాల్సి ఉంది. కానీ, సుమారు 90 నుంచి 100 నియోజకవర్గాల ఎమ్మెల్యేలు ఎక్కడా కనిపించడం లేదనీ విమర్శలు వినిపిస్తున్నాయి.కనీసం ప్రజల సమస్యలను కూడా వారు పట్టించుకోవడం లేదటా..?. పైగా.. సొంత పనులు చేసుకుంటున్నారన్నది కొన్నాళ్లుగా వినిపిస్తున్న మాట. ఈ విషయం.. తాజాగా ప్రజా ఫిర్యాదుల వరకు చేరింది. దీనిని సీఎం చంద్రబాబుకు పేషీ అధికారులకు టీడీపీ నాయకులు చేరవేశారటున్నారు. ఏం జరిగినా.. తమ ఎమ్మెల్యేలు పట్టించుకోవడం లేదని.. కర్నూలు, అనంతపురం జిల్లాలు సహా.. విజయ నగరం, విశాఖపట్నం జిల్లాల నుంచి కూడా.. లేఖలు అందించినట్లు సమాచారం. తమ ఎమ్మెల్యేలు కనీసం పట్టించుకోవడం లేదన్నది వారి వాదన. ఇది వాస్తవమే. ప్రభుత్వం కూడా "ఆలస్యం" జరగకుండా సొంతగానే పనులు చేస్తోంది. రహదారుల నిర్మాణం నుంచి ఇతర మౌలిక సదుపాయాల కల్పన వరకు.. ప్రభుత్వం నేరుగా చూస్తోంది. దీంతో ఎమ్మెల్యేలు కినుక వహిస్తున్నారు.ముఖ్యంగా ఎస్సీ నియోజకవర్గాల్లో అయితే.. కొత్త నాయకులు విజయం దక్కించుకున్న దరిమిలా పలుచోట్ల. పాత నేతల హవానే నడుస్తోందట... వారు సమాంతరంగా అధికారాలు చలాయిస్తున్నారు. ఇది ఎమ్మెల్యేలు వర్సెస్ సీనియర్ల మధ్య వివాదాలను రేపింది. దీంతో ప్రజలు ఎవరి వద్దకు వెళ్లాలన్న చర్చ జరుగుతోంది. ఫలితంగా పనులు జరగక.. ఇబ్బంది పడుతున్నారన్నది వాస్తవం. మరీ ముఖ్యంగా కొత్త రేషన్ కార్డుల కోసం వస్తున్న వారి సంఖ్య పెరుగుతోంది. క్షేత్రస్థాయిలో నాయకుల మధ్య ఉన్న విభేదాలు.. సీనియర్ల హవా కారణంగా.. సుమారు 80 నియోజకవర్గాలలో పరిస్థితి ఇబ్బందిగానే ఉందన్న వాదన చంద్రబాబు నుంచి కూడా వినిపించింది. ఈ పరిస్థితిని మార్చాలని కూడా ఆయన చెప్పారు. అయినా.. నాయకులు వెనక్కి తగ్గడం లేదు. పిల్లలు ఎమ్మెల్యేలు అయితే.. పెద్దలు, కోడలు ఎమ్మెల్యే అయిన చోట మామాలు.. చక్రం తిప్పుతున్నారు. పోనీ.. పనులు చేస్తే బెటరే. కానీ, చేయడం లేదు. దీంతో నియోజకవర్గాల్లో సెగ పెరుగుతుండడం గమనార్హం.

## ప్రతిష్టాత్మక ప్రధానమంత్రి అవార్డును అందుకున్న ప్రసన్న వెంకటేష్




**న్యూఢిల్లీ, ఏప్రిల్ 21 (వార్తాప్రభ) :** దేశంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రధానమంత్రి అవార్డు (2023)ను ఏ పి ఎస్ డబ్ల్యూ ఆర్ ఈ ఐ ఎస్ కార్యదర్శి వి. ప్రసన్న వెంకటేష్ సోమవారం డిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీ సమక్షంలో అందుకున్నారు. సోమవారం నాడు 17వ సివిల్ సర్వీస్ డే సంధర్భంగా డిల్లీలోని విజ్ఞాన్ భవన్ లో వికసిత్ భారత్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రధాని హాజరయ్యారు. ఈ సందర్భంగా పరిపాలనలో ఉత్తమ పనితీరు కనబరిచిన పలువురు ఐఏయస్ అధికారులకు ఈ అవార్డును కేంద్ర ప్రభుత్వం అందించింది. ప్రసన్న వెంకటేష్ జనవరి 2022 నుంచి జూలై 2024 వరకు ఏలూరు జిల్లాకు తొలి కలెక్టర్ గా పనిచేసిన సమయంలో ఆయన ప్రజలకు అందించిన సేవలకు గాను ప్రభుత్వం ఈ అవార్డు అందజేసింది. ఆయన ఏలూరు జిల్లా కలెక్టర్ గా పనిచేసిన సమయంలో ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడంతోపాటు, స్థిరమైన అభివృద్ధి లక్ష్యాల అమలులో భాగంగా మహిళలు, బాలికల్లో రక్తహీనత నివారణకు కృషి చేశారు. సామాజిక బాధ్యత చొరవ కింద జిల్లాలోని ఏజెన్సీ మండలాల్లో 'అక్షజ' అనే కార్యక్రమంతో గర్భిణీలు, ప్రసూతి మహిళల ఆరోగ్య సంరక్షణకు పాటుపడ్డారు. ఈ విధంగా, జిల్లాలో సుపరిపాలన అందించడం ద్వారా ఈ అవార్డుకు ఎంపికైన దేశంలోని 10 జిల్లాల కలెక్టర్లలో ప్రసన్న వెంకటేష్ ఒకరు. ఈ సంధర్భంగా అవార్డు అందజేసిన కేంద్ర ప్రభుత్వానికి ప్రసన్న వెంకటేష్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిచేందుకు ప్రజా సేవకునిగా శక్తివంచన లేకుండా తాను కృషి చేస్తానన్నారు.

# సివిల్ జడ్జీల (సీనియర్ డివిజన్) బదిలీలు, నియామకాలు

**అమరావతి,ఏప్రిల్ 21 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పలు జిల్లాల లోని సివిల్ జడ్జీలను (సీనియర్ డివిజన్) బదిలీ చేస్తూ, మరికొ ందరిని సివిల్ జడ్జీలు (సీనియర్ డివిజన్) గా నియమిస్తూ హైకోర్టు రిజిస్ట్రార్ (విజిలెన్స్) ఉత్తర్వులు జారీ చేశారు. అనంతపురం అదనపు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) గా పనిచేస్తున్న శ్రీమతి బి. నిర్మలను శ్రీకాకుళం జిల్లా టెక్కలిలో ప్రస్తుతం ఖాళీగా ఉన్న సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టు జడ్జిగా నియమించారు. అనంతపురం జిల్లా హిందూపురంలో సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టు జడ్జిగా పనిచేస్తున్న శ్రీ మనిపాటి శ్రీధర్‌ను శ్రీకాకుళం లో ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టు జడ్జిగా నియమించారు. ఆ స్థానంలో విధులు నిర్వహిస్తున్న శ్రీమతి కె.వి.ఎల్. హిమబిందును కృష్ణా జిల్లా మచిలీపట్నంలోని ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివి జన్) కోర్టు జడ్జిగా బదిలీ చేశారు. అక్కడ పనిచేస్తున్న శ్రీమతి ఎ. పద్మను అనంతపురంలో ప్రస్తుతం ఖాళీగా ఉన్న ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టు జడ్జిగా నియమించారు. అనంతపురం జిల్లా ధర్మవరంలో సివిల్ జడ్జి (సీనియ ర్ డివిజన్) గా పనిచేస్తున్న శ్రీమతి ఎ. గీతా వాణిని నెల్లూరు జిల్లా కావలిలో సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) గా నియమించారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న శ్రీమతి ఎం. శోభను ప్రకాశం జిల్లా కందుకూరు లో సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టు జడ్జిగా బదిలీ చేశారు. అక్కడ పనిచేస్తున్న శ్రీమతి ఎ. శోభా రాణిని కర్నూలు జిల్లా నందికొట్కూరులో ప్రస్తుతం ఖాళీగా ఉన్న సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టు జడ్జిగా నియమించారు. చిత్తూరు లో అదనపు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్)గా పనిచేస్తున్న శ్రీమతి ఎస్.పి.డి. వెన్నెలను గుంటూరు జిల్లా రేపల్లె సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టు జడ్జిగా నియమించారు. అక్కడ పని చేస్తున్న శ్రీ తమ్మినేని వెంకటేశ్వర్లును అనంతపురం జిల్లా ధర్మవ రంలో సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టు జడ్జిగా బదిలీ చేశారు. చిత్తూరు జిల్లా మదనపల్లిలో ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీని యర్ డివిజన్) గా పనిచేస్తున్న శ్రీ డి. వెంకటేశ్వర్లు నాయక్‌ను అనంతపురం జిల్లా హిందూపురంలో సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టు జడ్జిగా నియమించారు. కృష్ణా జిల్లా మచిలీ పట్నంలో ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) గా పనిచే స్తున్న శ్రీమతి కె.అరుణను కృష్ణా జిల్లా అవనిగడ్డలో సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టు జడ్జిగా బదిలీ చేశారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న శ్రీ షేక్ ఇబ్రహీం షరీఫ్ ను ప్రకాశం జిల్లా ఒంగో లులో ప్రస్తుతం ఖాళీగా ఉన్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శిగా నియమించారు. కర్నూలు జిల్లా ధోన్ లో సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) గా పనిచేస్తున్న శ్రీమతి ఎస్. తంగ మణిని కర్నూలు జిల్లా నంద్యాలలో ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టు జడ్జిగా నియమించారు. అక్కడ పనిచేస్తున్న శ్రీమతి బి. రాధా రాణిని కృష్ణా జిల్లా విజయవాడలో చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టు జడ్జిగా బదిలీ చేశారు. అక్కడ పనిచేస్తున్న శ్రీ ఎన్. రాజశేఖర్‌ను అనంతపురం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శిగా బదిలీ చేశారు. అక్కడ పనిచేస్తు న్న శ్రీ జి. శివ ప్రసాద్ యాదవ్‌ను అనంతపురం లోనే అదనపు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టు జడ్జిగా నియమించారు. కృష్ణా జిల్లా గన్నవరంలో అదనపు చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ మరియు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) గా పనిచేస్తున్న శ్రీమతి కె. జయ లక్ష్మిని చిత్తూరు జిల్లా మదనపల్లిలో ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టు జడ్జిగా నియమించారు. శ్రీకాకుళంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శిగా పనిచేస్తున్న శ్రీ ఆర్. శ్రీనివాసి నాయుడును విశాఖపట్నం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శిగా నియమించారు. అక్కడ పనిచేస్తున్న శ్రీమతి ఎం.వి. శేషమ్మను విశాఖపట్నం జిల్లా గాజువాకలో ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టు జడ్జిగా బదిలీ చేశారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న శ్రీమతి వై. శ్రీలక్ష్మిని విశాఖపట్నం జిల్లా గాజువాకలోనే అదనపు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) మరియు 8వ అదనపు చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టు జడ్జిగా నియమించారు.అక్కడ పనిచేస్తున్న శ్రీ ఎ. క్రిష్ణ ప్రసాద్‌ను విజయనగరంలో ప్రస్తుతం ఖాళీగా ఉన్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శిగా నియమించారు. తూర్పు గోదావరి జిల్లా అమలాపురంలో సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) గా పనిచేస్తున్న కుమారి ఎ. సాయి కుమారిని తూర్పు గోదావరి జిల్లా కొత్తపేటలో సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టు జడ్జిగా నియమించారు. అక్కడ పనిచేస్తున్న శ్రీ పి. రమణా రెడ్డిని తూర్పు గోదావరి జిల్లా అమలాపురంలో సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టు జడ్జిగా బదిలీ చేశారు. కృష్ణా జిల్లా విజయవాడలో 3వ అదనపు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) గా పనిచేస్తున్న శ్రీమతి ఆర్. శాంతి శ్రీని శ్రీకాకుళంలో అదనపు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టు జడ్జిగా నియమించారు. అక్కడ పనిచేస్తున్న శ్రీ సిహెచ్. యుగంధర్‌ను మచిలీపట్నంలో అదనపు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టు జడ్జిగా బదిలీ చేశారు. కర్నూలు జిల్లా ఆత్మకూరులో సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) గా పనిచేస్తున్న శ్రీ వి. వెంకటేశ్వరరావును కృష్ణా జిల్లా విజయవాడలోని 3వ అదనపు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టు జడ్జిగా నియమించారు. చిత్తూరు జిల్లా పీలేరులో సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) గా పనిచేస్తున్న శ్రీ కె. రవిని చిత్తూరులో అదనపు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టు జడ్జిగా నియమించారు. విజయనగరం జిల్లా బొబ్బిలిలో సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) గా పనిచేస్తున్న శ్రీమతి ఎ. అరుణ శ్రీని కృష్ణా జిల్లా గన్నవరంలో అదనపు చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ మరియు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టు జడ్జిగా నియమిస్తూ హైకోర్టు రిజిస్ట్రార్ (విజిలెన్స్) ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీ కాబడిన న్యాయమూర్తులు ఈనెల 30వ తేదీలోగా తమ పోస్టుల నుండి రిలీవ్ అయ్యి కొత్త పోస్టులలో జాయిన్ అవ్వాలని రిజిస్ట్రార్ (విజిలెన్స్) తమ ఉత్తర్వులలో పేర్కొన్నారు.

## టిడిపి జెండా ఎగరవేసిన ఎన్ఆర్ఐ గిరిబాబు



**విస్సన్నపేట,ఏప్రిల్ 21 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని కలగర గ్రామంలో ఎన్ఆర్ఐ గిరిబాబు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నవ్యాంధ్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని టిడిపి జెండా ఎగరవేశారు. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి ఎన్టీఆర్ విగ్రహానికి నిలువెత్తు పూలదండ వేయడం జరిగింది. చంద్రన్న పుట్టిన సందర్భంగా భారీ కేకు కట్ చేసి అందరికీ పంపిణీ చేశారు. సభ్యత్వ కార్డులను గిరిబాబు అందరి మెడలో వేయడం జరిగింది. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గరిమెళ్ళ భాస్కరరావు తుమ్మల చెన్నారావు కే చిన్నారావు టిడిపి కార్యదర్శి పి రమేష్ జి చలపతిరావు భారతీయ జనతా పార్టీ జిల్లా సీనియర్ నాయకులు నిగామాను సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## గూడూరు లో పోషణ పక్వాడ్ కార్యక్రమం



**పెడన,ఏప్రిల్ 21 (వార్తాప్రభ) :** గూడూరు మండలం గూడూరు గ్రామంలో గల అంగన్వాడీ కేంద్రం – 4 నందు సీడీపీఓ కె గ్లోరీ ఆధ్వర్యంలో నిర్వహించబడిన " పోషణ పఖ్వాడ" కార్యక్రమానికి అతిథిగా విచ్చేసి పోషకాహార విలువలను గూర్చి సభకు వివరించిన గూడూరు మండల పరిషత్ అధ్యక్షులు సంగా. మధుసూదనరావు కార్యక్రమంలో వీరితో పాటుగా సర్పంచ్ లింగం.సులోచన రాణి విజయకుమార్ ఐసిడియస్ సూపర్వైజర్ కే యు వి ఉషశ్రీ అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు గర్భిణీ స్త్రీలు బాలింతలు పాల్గొన్నారు.

## గర్భిణీ బాలింతలు తగు జాగ్రత్తలు తీసుకోవాలి :: ఏం.పి.డి.



**రాజాం, ఏప్రిల్ 21 (వార్తాప్రభ) :** గర్భిణీ బాలింతలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీడీవో శ్రీనివాసరావు కోరారు. సోమవారం స్థానిక ఐ సి ఎస్ డి కార్యాలయంలో పోషణ పక్వాడ ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడీ ద్వారా గర్భిణీలకు, బాలింతలకు , మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లలకు పౌష్టికాహారం అందించాలని సంకల్పంతో ప్రభుత్వం మహిళల ఆరోగ్యంగా, మరింత బలంగా ఉండాలని అన్నారు.అనంతరం గర్భిణీలకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు అంగన్వాడి వర్కర్స్ పాల్గొన్నారు

## బాపులపాడు గ్రామంలో చంద్రబాబు 75 వ జన్మదిన వేడుకలు



**హనుమాన్ జంక్షన్,ఏప్రిల్ 21 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రదాత నిత్య కృషివలుడు స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి మన్యశ్రీ నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదినా సందర్భంగా బాపులపాడు మండలం బాపులపాడు గ్రామంలో మేడిపూడి రామ్మోహన్ రావు, వీరమాచినేని బుజ్జి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేడేపూడి రామ్మోహన్ రావు పార్టీ జెండా ఎగురవేశారు. తుమ్మల చిన్న, పోతుమర్తి సత్యనారాయణ అన్న నందమూరి తారక రామా రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వీరమాచినేని సత్య ప్రసాద్, బుజ్జి కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి కి శు భాకాంక్షలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో కడగల శ్రీనివాసరావు, యార్లగడ్డ సత్యనారాయణ, గొట్టాపు వాసు, ఆళ్ల సురేష్, ఇమ్మంది రంగారావు, గారపాటి విజయలక్ష్మి ,ముమ్వ రామారావు, వడ్డీల లక్ష్మి, చలసాని కుసుమకుమారి, వడ్లమూడి ఆంజనేయులు, ముమ్వ వేణుగోపాల్, మొవ్వ లక్ష్మి, ముమ్వా నాగరాజు, కే నాగరాజు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రాటకొండ గిరి కుటుంబ సభ్యుల పరామర్శించిన విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**నందిగామ,ఏప్రిల్ 21 (వార్తాప్రభ) :** పట్టణ శివారు హనుమంతపాలెం గ్రామం నందు సోమవారం నాడు రాటకొండ వెంకటగిరి పెద్దకర్మ కార్యక్రమంలో నందిగామ మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి మరియు కూటమి నేతలతో కలిసి హాజరైన ప్రభుత్వ విప్ స్థానిక ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య గిరి కుటుంబ సభ్యులతో కలిసి ఆయన చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థించారు. గిరి కుటుంబ సభ్యుల ను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతిని సౌమ్య తెలియచేశారు.

# పేదల బాంధవుడు చంద్రన్న

● టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్



**అమరావతి,ఏప్రిల్ 21 (వార్తాప్రభ) :** ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒక వ్యక్తి కాదని ఆయన ఒక శక్తి అని. అభివృద్ధి, సంక్షేమమే ఆయన ధ్యేయమని పేద బడుగు బలహీన వర్గాల సాధికారతే చంద్రన్న లక్ష్యమని అటువంటి గొప్ప నాయకుడు ఆశయ సాధనకు అందరం కలిసి పని చేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్లరమేష్ అన్నారు. మంగళగిరి తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. పి4 సూత్రాన్ని ముందుకు తీసుకెళ్లి సమసమాజ స్థాపనకు కృషి చేయాలని, రాష్ట్ర ఉన్నతి కోసం కేవలం 4 గంటలు నిద్రిస్తూ 20 గంటలు శ్రమిస్తున్న మహోన్నత వ్యక్తి మన చంద్రన్న అని ఆయన కొనియాడారు. సామాన్య రైతు కుటుంబంలో పుట్టి ఎన్నో వేల కుటుంబాల్లో వెలుగులు నింపిన చంద్రబాబు జీవితం అందరికీ ఆదర్శప్రాయమని ఇటువంటి గొప్ప నేత ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో పుట్టటం తెలుగు వారి అదృష్టమని, అటువంటి గొప్ప నాయకుడికి ఆంధ్ర రాష్ట్ర ప్రజల ఆశీస్సులు మెండుగాఉండి, నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో, సంతోషంగా జీవించాలని, చంద్రబాబు అంకితభావం, దూరదృష్టి ఏపీని ప్రగతి పథంలో నడిపిస్తుందని అన్నారు. చంద్రబాబు పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్నారు. ఆధునిక ఆంధ్రప్రదేశ్‌కు బాటలు వేస్తున్న విజనరీ లీడర్ చంద్రన్న పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి, తెదేపా నాయకులకి, కార్యాలయ సిబ్బందికి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో గురజాల మాల్యాద్రి, తెలుగు మహిళా నాయకులు వాసిరెడ్డి రాధిక, కె వాణి, ముని రత్నం నాయుడు, వీరాంజనేయులు, ప్రసాదరావు, బలరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక

● నూతన అధ్యక్షులుగా డాక్టర్ బండి శ్యామసుందరరావు (మయూరి శ్యామ్ యాదవ్)







**తిరుపతి,ఏప్రిల్ 21 (వార్తాప్రభ) :** ఆంధ్ర ప్రదేశ్ టెన్నికాయిట్ రాష్ట్ర గౌరవ చైర్మెన్ వై. డి. రామారావు, రాష్ట్ర అధ్యక్షుడు పి. రవీంద్రనాథ్ మరియు రాష్ట్ర జనరల్ సెక్రటరీ కె.యన్ .వి. సత్యనారాయణ వారి ఆదేశాల మేరకు తిరుపతి జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక తిరుపతి పట్టణం లోని అను ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్ నందు 20 ఏప్రియల్ న స్టేట్ అబ్జర్వర్ యన్.టి ప్రసాద్, డిఎస్ డి ఓ షేక్ సయ్యద్ సాహెబ్, రిటర్నింగ్ ఆఫీసర్ ( అడ్వకేట్ ) డాక్టర్. సి .చంద్రశేఖర్ ల పర్యవేక్షణ లో ఎన్నికలు నిర్వహించడం జరిగింది. తిరుపతి జిల్లా నూతన అధ్యక్షులుగా డాక్టర్ బండి శ్యామ సుందర రావు (మయూరి శ్యామ్ యాదవ్) ను ఉపాధ్యక్షులుగా పైడి కోటేశ్వర రావు మరియు కావలి మల్లికార్జున ను సెక్రటరిగా గెరిటి చెంచయ్య ను జాయింట్ సెక్రటరిలుగా గూడూరు రమేష్ మరియు బూదూరు రాంబాబు లను ట్రెజరర్ గా బుసగాని మహేష్ ను ఇసి మెంబెర్స్ గా . కటారి అరుణ్ కుమార్,చాట మునిరాజ, సి. హెచ్. విజయలక్ష్మి, సి. హెచ్. జగదీశ్వరరావు, కె. మంజుల లను ఎన్నుకో వడం జరిగింది.. ఈ సంధ్బంగా నూతన అధ్యక్షులు డాక్టర్ మయూరి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ తిరుపతి జిల్లా నుండి రాబోయే రోజుల్లో టెన్నికాయిట్ క్రీడ ద్వారా మా నూతన కమిటీ అందరి సహాయ సహారాలతో మన రాష్ట్రానికి మంచి పేరు వచ్చే విధంగా విద్యార్థిని విద్యార్థుల క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసి ఉత్తమ టేన్నికాయిట్ క్రీడాకారులుగా అయ్యేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఇదేవిధంగా రాష్ట్ర గౌరవ చైర్మన్ డి రామారావు కి , రాష్ట్ర అధ్యక్షులు పి రవీంద్రనాథ్ కి ,రాష్ట్ర జనరల్ సెక్రెటరీ కె యన్ వి సత్యనారాయణ కి ,స్టేట్ అబ్జర్వర్ యన్. టి. ప్రసాద్ కి ,డిస్టిక్ స్పోర్ట్స్ డెవలప్మెంట్ ఆఫీసర్ షేక్ సయ్యద్ సాహెబ్ కి , రిటర్నింగ్ ఆఫీసర్ (అడ్వకేట్ ) డాక్టర్ సి . చంద్రశేఖర్ కి మరియు నూతన కమిటీ సభ్యులకు తన ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## బదిలీల లో ఎస్.జి.టి, ఉపాధ్యాయులకు మాన్యువల్ కౌన్సిలింగ్ నిర్వహించాలి

● డెమొక్రటిక్ పి.ఆర్.టీ.యు, రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ డి.శ్రీను.




**విజయవాడ,ఏప్రిల్ 21 (వార్తాప్రభ) :** డెమొక్రటిక్ పి.ఆర్.టి.యు కృష్ణా జిల్లా శాఖ అవనిగడ్డ ప్రాంతీయ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ డి.ఎస్ డెమొక్రటిక్ పి ఆర్ టి యు కృష్ణా జిల్లా శాఖ అవనిగడ్డ లో నిర్వహించిన 8 మండలాల ప్రాంతీయ సమావేశంనకు ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ డి శ్రీను హాజరైనారు. ఈ ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయులకు జరుగునున్న బదిలీల లో కనీసం ఎస్.జి.టీ లకు మాన్యువల్ కౌన్సిలింగ్ కి అవకాశం కల్పించాలని ఎస్.జి.టి లు ట్రాన్స్ఫర్లకు దరఖాస్తు చేయాల్సి వస్తే సుమారు 2000 నుంచి 2500 ఆప్షన్స్ ఇవ్వాల్సి వస్తుందని ఏ ప్రాంతానికి వెళతాము అనే అంశం తెలిసే పరిస్థితులు లేనందున వారి కుటుంబ సంక్షేమం నిమిత్తం రోజు కి 500 మంది చొప్పున మాన్యువల్ కౌన్సిలింగ్ నిర్వహించాలని డాక్టర్ డీ. శ్రీను కోరారు.అలాగే యూపీ స్కూల్ లకు స్కూల్ అసిస్టెంట్ పోస్టు మంజూరు చేయాలని క్లస్టర్ ప్రధానోపాధ్యాయల పోస్టులను పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కృష్ణా జిల్లా శాఖ అధ్యక్షుడు జీ.వీ.ఎస్ పెరుమాళ్ళు ప్రధాన కార్యదర్శి నున్న రాంబాబు గౌరవ అధ్యక్షులు డి.సత్యనారాయణ రాష్ట్ర కార్యదర్శి రాఘవ శ్రీనివాస్, వివిధ మండలాల బాధ్యులు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. గత 15 సంవత్సరాలు గా అవనిగడ్డ టీచర్స్ కోపరేటివ్ సొసైటీ ని అద్భుతంగా నిర్వహిస్తున్న సొసైటీ అధ్యక్షులు పెరుమాళ్ కి మిగిలిన కార్యవర్గ సభ్యులకు ప్రత్యేక అభినందనలు.

## ఉపాధ్యాయులు విద్యార్థులకు చదువుతోపాటు మంచి చెడులను కూడా నేర్పించాలి..

● గన్నవరం సిఐ శ్రీ బివి శివప్రసాద్...




**గన్నవరం,ఏప్రిల్ 21 (వార్తాప్రభ) :** ప్రస్తుతం ఉన్న సమాజంలో విద్యార్థినీ విద్యార్థులకు చదువుతోపాటు ఏది మంచి ఏది చెడు అనే విషయాలు కూడా వారికి నేర్పించాలని, నైతిక విలువలను వారికి తెలియజేయాలని గన్నవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ బి వి శివప్రసాద్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను కోరారు. ఆయన ముస్తాబాద నవభారత్ హై స్కూల్ 23వ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థిని విద్యార్థులు చదువుతోపాటు ఎక్స్ట్రా కరిక్యులర్ యాక్టివిటీస్ లో కూడా పాల్గొనాలని, వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయడంలో తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. లయన్స్ జిల్లా ద్వితీయ వైస్ గవర్నర్ చెన్నారెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ నవభారత్ హైస్కూల్ నందు చదువుతోపాటు సమాజ హితం కోసం అనేక కార్యక్రమాలు చేస్తారని దానికి ఉదాహరణ గత సంవత్సరం వరదలు సంభవించినప్పుడు తల్లిదండ్రుల సహాయంతో వరద ప్రభావిత ప్రాంతాలలోని విద్యార్థిని విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేయడం, ఆహార పొట్లాలు అందించడం మరియు పాడేరు గిరిజన ప్రాంతాలలో నూతన దుస్తులను గిరిజనులకు అందజేయడం వంటి ఎన్నో కార్యక్రమాలు ఉన్నాయి. వి సి ఎస్ అండ్ టి ఏ అధ్యక్షులు తాళ్లూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను చదువుతోపాటు వారి సర్వతో ముఖ అభివృద్ధికి పాటుపడే పాఠశాలలో చేర్పించాలని, వారిని ప్రేమతో చూడాలి కానీ గారాబం చేయరాదని తల్లిదండ్రులకు సూచించారు. కిడ్స్ కాన్వకేషన్ అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ విశేషంగా అలరించాయి.. ముఖ్యంగా అల్లూరి సీతారామరాజు ఏకపాత్రాభినయం, పరమానందయ్య శిష్యుల కథ స్కిట్ మరియు కాన్ తార నృత్యం అందర్నీ అలరించాయి. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ షేక్ ఇమామ్, గవర్నింగ్ బాడీ సభ్యులు ఆరుమళ్ళ మోహన్ రెడ్డి , సింగ్ నగర్ డివిజన్ అధ్యక్షులు గుండె స్లీబా, పాఠశాల ప్రిన్సిపాల్ షేక్ జాకీర సూల్తానా, మేకల కోటేశ్వరావు,టి సాంబశివరావు, అరుమళ్ళ కనకదుర్గ, తాళ్లూరి లక్ష్మి, ఉషారాణి మరియు తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నిబంధనలు పాటించని మద్యం వ్యాపారులు

● ప్రభుత్వ నిబంధనలకు తూట్లు.. అనుమతులు తీసుకోకుండానే పర్మిట్ రూములు నిర్వహణ

**పెనుగంచిప్రోలు,ఏప్రిల్ 21 (వార్తాప్రభ) :** మండల కేంద్రం అయిన పెనుగంచిప్రోలు లో మద్యం విక్రయాలకు లైసెన్స్ పొందిన వ్యాపారులు ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. దుకాణాల్లో విక్రయాలు కంటే బెల్ట్ షాపుల్లో విక్రయాలకు ప్రాధాన్యత ఇస్తూ మందుబాబులు దగ్గర నుండి ఎమ్మార్పీ ధరల కంటే అధికంగా డబ్బులు వసూలు చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. పెనుగంచిప్రోలు మండలంలో మొత్తం నాలుగు మద్యం షాపులకు ప్రభుత్వం నుండి అనుమతులు తీసుకొని షాపు యజమానులు మొత్తం సిండికేట్ గా మారి మందుబాబుల జేబులు గుల్ల చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం షాపులో మద్యం విక్రయించుకునేందుకే అనుమతులు పొందారు. షాపులో పక్కన మద్యం సేవించాలంటే తప్పనిసరిగా పర్మిట్ రూములు కు అనుమతులు పొందాల్సి ఉండగా ఏ ఒక్క షాపుకు కూడా పర్మిట్ రూములకు పర్మిషన్ తీసుకోకుండా ఇష్టానుసారంగా భారీ షెడ్లు ఏర్పాటు చేసి మందుబాబులు మద్యం సేవించేందుకు అవకాశం కల్పిస్తూ ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారు. ప్రభుత్వ నిబంధనలు అమలు చేయాల్సిన ఎక్సేంజ్ శాఖ అధికారులు కన్నెత్తి చూడక పోవడంపై పలు అనుమానాలకు అవకాశం ఇస్తున్నారని స్థానికులు తెలుపుతున్నారు.



## వక్ఫ్ చట్ట సవరణ కరపత్రాన్ని విడుదల నాయకులు




**కర్నూలు,ఏప్రిల్ 21 (వార్తాప్రభ) :** కర్నూలు జిల్లా పార్టీ ఆఫీసు నందు వక్ఫ్ చట్ట సవరణ కరపత్రాన్ని మైనారిటీ సోదర సోదరీ మణులతో కలిసి బి. జె.పి.కార్యాలయంలో విడుదల చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బి. సీ.నాయకులు ఉసేనప్ప, ఉపాధ్యక్షుడు శ్రీరాములు యాదవ్ మరియు జిల్లా వక్ఫ్ చట్ట సవరణ కన్వీనర్ మల్లేష్ నాయుడు మరియు జిల్లా మైనార్టీ మోర్చ అధ్యక్షుడు & వక్ఫ్ ప్రోగ్రాం కో కన్వీనర్లు నూర్ వలి ఖాన్ మరియు ఉసేనప్ప యాదవ్ ల సమక్షంలో రాష్ట్ర అధికార ప్రతినిధి డా?వినూషా రెడ్డి మరియు ముఖ్య అతిథి గా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగరాజు యాదవ్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి కోటి యాదవ్ , మహిళామోర్చ రాష్ట్ర జిస్ గీతా మాధురి, జిల్లా అధికార ప్రతినిధి సాయి ప్రదీప్, మరియు సోషల్ మీడియా కన్వీనర్ రఘునాథ్ గౌడ, ఆదోని సౌత్ జోన్ మండలాధ్యక్షుడు భాష మొదలగున వారు విడుదల చేయడం జరిగింది.

## వీరవల్లి గ్రామంలో ఘనంగా సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు..



**హనుమాన్ జంక్షన్, ఏప్రిల్ 21 (వార్తాప్రభ) :** వీరవల్లి గ్రామంలోని ఎన్టీఆర్ కూడలిలో సీఎం చంద్రబాబు 75వ పుట్టినరోజు వేడుకలు గన్నవరం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు ఆదేశాల మేరకు గ్రామ టీడీపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా దాదాపు 200 మందికి మిఠాయిలు, పండ్లు పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు లంక బాబు సురేంద్ర మోహన బెనర్జీ, గుండపనేని ఉమవర ప్రసాద్, ఎంపీటీసీ అమృతపల్లి సూర్య నారాయణ,కలపాల రాజబాబు,ఉప సర్పంచ్ లంక అజయ్, మాజీ సర్పంచ్ పిల్లా రామారావు, జిల్లా తెలుగు యువత కార్యదర్శి మందాది రవీంద్ర,గుండపనేని వేణు గోపాల్, గోళ్ళ విష్ణు, నందమూరి సత్యనారాయణ, లంకా కిషోర్, లంక ఆనంద్, నళినికాంత్, మోర్ల కనకరావు, బుగ్గా శివ, కలపాల స్పర్జన రావు, ఇతర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి ఫుట్‌బాల్ టోర్నమెంట్‌కు ఎంపికైన ఎం.ఎస్.ఎన్. చారిటీస్ విద్యార్థిని



**కాకినాడ,ఏప్రిల్ 21 (వార్తాప్రభ) :** మహారాష్ట్ర రాష్ట్రంలోని కోల్హాపూర్ పట్టణంలో ఏప్రిల్ 25 నుండి 29 వరకు జరగనున్న జాతీయ స్థాయి ఫుట్‌బాల్ టోర్నమెంట్‌కు ఎం.ఎస్.ఎన్.చారిటీస్ పాఠశాల 8వ తరగతి విద్యార్థిని టి.మేఘన ఎంపిక అయ్యారు.ఈ సందర్భంగా ఎం.ఎస్.ఎన్.చారిటీసు కార్యనిర్వహణాధికారి, సహాయక కమీషనర్, కరస్పాండెంట్ కె.విజయలక్ష్మి, ప్రధానోపాధ్యాయుడు ఎం.ఎస్. సుబ్రహ్మణ్యం, వ్యాయామ ఉపాధ్యాయుడు వి.గోవింద్, కేసరి శ్రీనివాసరావు టి.మేఘనకు హార్దిక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎం.ఎస్.ఎన్.చారిటీస్ కార్యనిర్వహణాధికారి, సహాయక కమీషనర్,, కరస్పాండెంట్ కె.విజయలక్ష్మి టి.మేఘన తన కృషి, పట్టుదల, క్రీడపై ఉన్న ఆసక్తితో మరింత గౌరవనీయమైన స్థాయిలకు ఎదగాలని ఆకాంక్షించారు.జాతీయ స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించాలనే ఆకాంక్షను వ్యక్తం చేశారు.

## దివ్యాంగ బాల బాలికల వసతి గృహాలు చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు

● వాటర్ ప్యూరీ ఫైర్ మిషన్,పండ్లు, స్వీట్లు అందజేసిన చోడిపల్లి సతీష్






**కాకినాడ,ఏప్రిల్ 21 (వార్తాప్రభ) :** అభివృద్ధి ప్రదాత, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా 10వ డివిజన్ ఇంచార్జి చోడిపిల్లి సతీష్ మిత్ర బృందం ఆధ్వర్యంలో వజ్రోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా కాకినాడ కల్పన బ్రిడ్జి క్రింద గల దివ్యాంగ బాల బాలికల మహర్షి సాంబమూర్తి పాఠశాల నందు కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు చేతుల మీదుగా కేక్ కట్ చేసి విద్యార్థుల ఉపయోగార్థం వాటర్ ప్యూరీ ఫైడ్, కూల్, హాట్ వాటర్ మిషనరీ ,100 కేజీలు బియ్యం, విద్యార్థులకు పండ్లు ,స్వీట్స్ పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో చోడిపల్లి సతీష్ మిత్ర బృందం,10వ డివిజన్ నాయకులు కార్యకర్తలు, పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## ప్రజావాణి లో వచ్చిన పిర్యాదుల పై తక్షణమే చర్యలు తీసుకోవాలి.

**జోనల్ కమిషనర్ ఉపేంద్ర రెడ్డి ఆదేశం**




**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 21 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి జోన్వ్యాప్తంగా సోమవారం ప్రజావాణి కార్యక్రమం కొనసాగింది .జోనల్ కార్యాలయం తోపాటు శేరిలింగంపల్లి, చందానగర్, యూసుఫ్‌గూడా,పటాన్ చెరువు సర్కిల్లో అధికారులు ప్రజల నుంచి వినతులను స్వీకరించారు.కాగా మొత్తం 27 వినతులు అధికారులకు అందాయి.ఇందులో జోనల్ కార్యాలయంలో 8,శేరిలింగంపల్లి సర్కిల్ కార్యాలయంలో 11, యూసఫ్ గూడ సర్కిల్ కార్యాలయంలో 5,చందానగర్ సర్కిల్ కార్యాలయంలో 3 చొప్పున వినతులు వచ్చాయి. ఇందులో పట్టణ ప్రణాళిక,పన్ను విభాగం,ఇంజనీరింగ్ కు సంబంధించి సమస్యలను ప్రజలు వినతిపత్రం రూపంలో అందించారు.ఈ సందర్భంగా కమిషనర్ జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన వినతులపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అత్యంత ప్రాధాన్యతగా భావించి క్షేత్రస్థాయి పరిశీలనలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టి తీసుకున్న చర్యలను తిరిగి ప్రజలకు నివేదించాలని జోనల్ కమిషనర్ సూచించారు.జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి ఆయా విభాగాల అధికారులతో కలిసి ప్రజావాణిలో వినతులను స్వీకరించారు.

## లబ్ధిదారునికి ఎల్ ఓ సి ని అందజేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 21 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ కు చెందిన తాటి శ్రీనివాస్ అనారోగ్య పరిస్థితులతో పంజాగుట్ట నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆయనకు మెరుగైన వైద్యచికిత్స నిమిత్తం కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసిని అందజేశారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ...ప్రవేట్ ఆసుపత్రిలకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రులలో కార్పొరేట్ వైద్యం అందుతుందని అన్నారు. సీఎం సహాయానిధి పేద ప్రజలకు కొండంత అండగా మారిందని, నియోజకవర్గ ప్రజలు సిఎంఆర్ఎఫ్, ఎల్ వో సి లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు, మహిళా సంఘాలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భూ నీలా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వార్ల తృతీయ వార్షిక బ్రహ్మోత్సవాలు



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 21 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ శ్రీనివాస నగర్ కాలనీలో శ్రీ శ్రీనివాస అభయాంజనేయ స్వామి దేవస్థానంలో శ్రీ భూ నీలా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వార్ల తృతీయ వార్షిక బ్రహ్మోత్సవాలలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ కూకట్ పల్లి నియోజకవర్గం ఇంచార్జ్ బండి రమేష్ లతో కలిసి పాల్గొన్నారు. అనంతరం వేద పండితుల ఆశీర్వచనల మధ్య శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ...శ్రీ భూ నీలా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారి తృతీయ వార్షిక బ్రహ్మోత్సవాలలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రజా ప్రభుత్వంలోనే దేవాదయ శాఖ అభివృద్ధి చెందుతుందని, స్వామివారి ఆశీస్సులు, అనుగ్రహంతో నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్, మాజీ కార్పొరేటర్ రాఘవేందర్ రావు, మాజీ కార్పొరేటర్ ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి,ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మీ దేవేందర్, నాగిరెడ్డి, యువకిరణ్ రెడ్డి, శ్రీకాంత్, నవీన్,సురేష్ ఆలయ కమిటీ సభ్యులు, కాలనివాసులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

### రైల్వే అధికారులతో జహీరాబాద్ పార్లమెంటరీ సభ్యుడు సురేష్ షట్కార్. ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్

**కామారెడ్డి, ఏప్రిల్ 21 (వార్తాప్రభ)** )కామారెడ్డి రైల్వే స్టేషన్ అభివృద్ధిపై సమీక్ష ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ రైల్వే స్టేషన్ అభివృద్ధిలో భాగంగా రైల్వే స్టేషన్ ప్రవేశ దారి వెడల్పు పనుల్లో 28 మీటర్లు మాత్రమే వెడల్పు చేయాలని మధ్యలో నుండి 14 మీటర్లు ఎడమవైపు 14 మీటర్లు కుడివైపు ఉన్న షాపులు మాత్రమే తొలగించాలన్నారు.షాపులు పోయిన యజమానులకు త్వరలో రైల్వే డిపార్ట్మెంట్ వారు నిర్మించే దుకాణ సముదాయాల్లో వారికి కేటాయించాలన్నారు. రైల్వే ప్రయాణికులకు మరుగుదొడ్లు లేక చాలా అసౌకర్యంగా ఉందన్నారు. అలాగే రైల్వే గేటు వద్ద ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఫ్లైఓవర్ బ్రిడ్జ్ మూడు నుంచి ఆరు నెలల లోపు కట్టాలని అన్నారు.ఎంపీ సురేష్ షట్కర్ మాట్లాడుతూ ఏ ఆర్ ఎస్ ఎస్ స్కీం లో భాగంగా కామారెడ్డి రైల్వే స్టేషన్ మోడల్ రైల్వే స్టేషన్ గా నిర్మించబడుతుందన్నారు. స్థానికుల సౌకర్యం కొరకు రెస్ట్ రూమ్ లో నిర్వహించడం జరుగుతుంది అన్నారు.

# చెమటోడ్చుతున్న రైతన్నకు అండగా కాంగ్రెస్!!

● కటింగ్ లేకుండా వడ్లు కొనేలా కట్టుదిట్టమైన చర్యలు ● సన్నాలకు 500రూ బోనసిస్తున్న మనసున్న ప్రభుత్వం ● 48 గంటల్లోనే రైతుల ఖాతాలో ధాన్యం డబ్బులు ● రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్





**పెద్దపల్లి/ గోదావరిఖని: ఏప్రిల్ 21 (వార్తాప్రభ ప్రతినిధి)** చెమటోడ్చుతున్న రైతన్నకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తున్నదని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అన్నారు. ఈ మేరకు సోమవారం నియోజకవర్గం పరిధిలోని జనగామ గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.....కటింగ్ లేకుండా వడ్లు కొనేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నామని తెలిపారు. సన్నాలకు 500రూ బోనసిస్తున్న మనసున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని కొనియాడారు. వడ్ల కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని అమ్మిన రైతుకు 48 గంటల్లోనే వడ్ల డబ్బులు రైతుల ఖాతాలో పడే విధంగా చర్యలు తీసుకున్న గొప్ప ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ప్రశంసించారు.

# వరల్డ్ కెరీర్ వృద్ధికి వారధిగా ఇంగ్లీష్!!

● ప్రపంచవ్యాప్తంగా ఇంగ్లీష్ భాష ప్రముఖం ● ఇంటర్నెట్ భాషగా సైతం ఇంగ్లీష్ లాంగ్వేజ్ ● గ్లోబల్ కమ్యూనికేషన్‌లో ఇంగ్లీష్ పాత్ర అపూర్వం ● విద్య, ఉద్యోగం, రిలేషన్షిప్ అన్నింటికి యూనిక్ ఇంగ్లీష్ వ్యక్తిగత వృద్ధిపై ఇంగ్లీష్ ప్రభావం అధికం ● పెద్దపల్లి డిగ్రీ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ వనజ



**పెద్దపల్లి/ గోదావరిఖని: ఏప్రిల్ 21 (వార్తాప్రభ ప్రతినిధి)**ప్రపంచ (వరల్డ్) కెరీర్ వృద్ధికి వారధిగా ఇంగ్లీష్ భాష నిలుస్తున్నదని పెద్దపల్లి మహాత్మ జ్యోతిరావు పూలే మహిళ డిగ్రీ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ వనజ అన్నారు. సోమవారం గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇంగ్లీష్ డిపార్ట్మెంట్ హెడ్ డాక్టర్ సుబ్బారావు ఆధ్వర్యంలో "ద రోల్ ఆఫ్ ఇంగ్లీష్ ఇన్ గ్లోబల్ కమ్యూనికేషన్" అనే అంశంపై ఒకరోజు సెమినార్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ వనజ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె డిగ్రీ విద్యార్థులకు పలు సూచనలను చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఇంగ్లీష్ భాష ప్రముఖం అని తెలిపారు. గ్లోబల్ కమ్యూనికేషన్‌లో ఇంగ్లీష్ పాత్ర అపూర్వం, అమోఘం, అనంతం అని అన్నారు. విద్య, ఉద్యోగం, రిలేషన్షిప్ అన్నింటికి యూనిక్ ఇంగ్లీష్ భాష వివరించారు. వ్యక్తిగత వృద్ధిపై ఇంగ్లీష్ ప్రభావం అధికం కాగలదు అని అన్నారు. ఇంటర్నెట్ భాషగా ఇంగ్లీషును నిర్ణయించడానికి ప్రధాన కారణం ప్రపంచవ్యాప్తంగా ఆంగ్ల భాష అందుబాటులో ఉండటమే అని అన్నారు. విద్యార్థులు ఇంగ్లీష్ భాషపై పట్టు సాధించి ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జై కిషన్ ఓజా, డాక్టర్ సురేష్, ఉషారాణి, అధిక సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.




# కాంట్రాక్టర్లుఇసుక ర్యాంపుల్లో బరితెగింపు

● గిరిజనుల మధ్య సొసైటీల పేరిట పిచ్చి ● ప్రశ్నించే వారిపై దాడులు ● చర్యలు తీసుకోని ఆఫీసర్లు ● ఇసుక ర్యాంపులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు పూనెం రమేష్ పిర్యాదు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 21 వార్తా ప్రభ ప్రతినిధి**మణుగూరు, గోదావరి నడిబొడ్డున ఇసుక తవ్వకాలు కనులుండి చూడలేని అధికారులు, మైనింగ్ శాఖ అధికారులే రేజింగ్ కాంట్రాక్టర్ల కు అండదండగా నిలవడంతో బరితెగించిన రేజింగ్ కాంట్రాక్టర్ల వల్ల సొసైటీలలో వర్గపోరు నడుస్తున్న విషయాన్ని ఆదివాసీ సంక్షేమ పరిషత్ మణుగూరు డివిజన్ జాయింట్ సెక్రటరీ పూనెం రమేష్ కలెక్టర్ జితేష్ వి పాటిల్ కు ఫిర్యాదు చేశారు. ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో మణుగూరు డివిజన్ జాయింట్ సెక్రటరీ పూనెం రమేష్ జిల్లా కలెక్టర్ ను కలిసి మణుగూరు మండలం పరిధిలోని ఇసుక ర్యాంపు నిర్వహణలో ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ.. స్థానిక ఆదివాసీల సొసైటీలలో వర్గాలుగా చీల్చి, పలు దాడులకు పేరేపిస్తున్న రేజింగ్ కాంట్రాక్టర్ల పై సమగ్ర విచారణ జరిపి, నిబంధనలను ఉల్లంఘించిన ఇసుక ర్యాంపులను తక్షణమే నిలుపుదల చేసి, రేజింగ్ కాంట్రాక్టర్ల పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అదే విధంగా సాంబాయిగూడెం, విజయనగరం, అనంతారం, అన్నారం, పద్మగూడెం, చినరాయిగడెం, మొదలగు మండల పరిధిలో నిర్వహిస్తున్నటువంటి ఇసుక ర్యాంపుల్లో ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ గోదారమ్మ నడి బొడ్డున మిషనరీలతో తవ్వకాలు చేస్తూ, టిప్పర్లతో డంపింగులు చేస్తూ.. సొసైటీ సభ్యులకు ఉపాధి లేకుండా చేస్తున్నారన్నారు. ఇట్టి విషయమై పలువురు ప్రశ్నించగా.. వారిపై సొసైటీ కమిటీ మెంబర్లను ఉసుగొల్పి, రెచ్చగొట్టి, తోటి సభ్యులపై పలు దాడులు జరిగే విధంగా రేజింగ్ కాంట్రాక్టర్లు పేరేపిస్తున్నారు. రేజింగ్ కాంట్రాక్టర్ల ఆధిపత్యం పోరుకోసం అమాయక ఆదివాసీల మధ్య చిచ్చు పెడుతూ.. ప్రశాంతంగా ఉన్న గ్రామాలలో రక్తపాతం సృష్టిస్తున్నారు. రోడ్లపై అతివేగంతో యాక్సిడెంట్ లు చేయడమే కాకుండా.. పల్లెల్లో కూడా స్థానిక ప్రజలకు ప్రాణ భయం పుట్టిస్తున్నారు. ఇలా ఎవరికి ఇష్టమొచ్చినట్లుగా రేజింగ్ కాంట్రాక్టర్లు చలామణి అవుతూ.. ప్రభుత్వ నిబంధనలకు తూట్లు పొడుస్తున్నారు. అంతే కాకుండా.. ఇసుక లోడింగ్ విషయంలో ఒక లారీ సీరియల్ పెట్టినందుకు 1500/- రూపాయలు చొప్పున 2 బకెట్ లకి 1500/- రూపాయల చొప్పున 3000 /- రూపాయలు వసూలు చేస్తూ.. ఒక లారీకి మొత్తం అక్షరాల 4500/- రూపాయలు వసూలు పాల్పడుతున్నారని, బాధిత లారీ డ్రైవర్లు వాపోతున్నారు. వైలేషన్ జరుగుతుందని న్యూస్ కవరేజ్ కోసం వెళ్లిన పాత్రికేయులను లోపలికి కూడా రానివ్వకుండా అడ్డుకుంటున్నారు. కావున ఇట్టి ఇసుక ర్యాంపులపై పూర్తి స్థాయిలో సమగ్ర విచారణ చేపట్టవలసిందిగా ఆదివాసీ సంకేమ పరిషత్ మణుగూరు డివిజన్ జాయింట్ సెక్రటరీ జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేయగా స్పందించిన జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి పూర్తి స్థాయిలో ఇసుక ర్యాంపులపై విచారణ జరిస్తామని, నిబంధనలను ఉల్లంఘించిన ఇసుక ర్యాంపులపై తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




**కూకట్ పల్లి,ఏప్రిల్ 21(వార్తాప్రభ):**పూర్వ విద్యార్థుల ఆత్మ సమ్మేళనం సోమవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు వైష్ణవి గ్రాండ్ హోటల్ కేపీహెచ్బీ కాలనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జగద్గిరిగుట్ట కొత్బుల్లాపూర్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా 2006-07 బ్యాచ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు సన్మానోత్సవం పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులకు విజయ, కళావతి ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించారు. విద్యార్థులు పాత జ్ఞాపకాలని నెమరు వేసుకున్నారు.ఈ కార్యక్రమంలో శ్రీధర్, శ్రీనివాస్, బద్రీనాథ్, సోమయ్య మాధవచారి, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వరిధాన్యం కొనుగోలు కొరకు పూర్తి స్థాయి ఏర్పాట్లు

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల, ఏప్రిల్ 21(వార్తాప్రభ):**యాసంగి 2024-25 సంవత్సరానికి గాను రైతుల నుండి వరిధాన్యం కొనుగోలు చేసేందుకు జిల్లాలో పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని లక్షెట్టిపేట మండలం కొత్తూర్లో అంజనీపుత్ర గ్రామ సంఘం ఆధ్వర్యంలో, వెంకట్రావుపేట గ్రామంలో వినాయక గ్రామైఖ్య సంఘం ఆధ్వర్యంలో, ఎల్లారం గ్రామంలో రాజరాజేశ్వర గ్రామ సంఘం ఆధ్వర్యంలో, గుల్లకోట గ్రామంలో లక్ష్మీప్రసన్న గ్రామ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలతో పాటు హాజీపూర్ మండలం గుడిపేటలో వెలుగురేఖ గ్రామ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి వరిధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి వరిధాన్యం కొనుగోలు కొరకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. జిల్లాలో 3 లక్షల 31 వేల 935 మెట్రిక్ టన్నుల వరిధాన్యం దిగుబడి అంచనా వేయడం జరిగిందని, ధాన్యం కొనుగోలు కొరకు జిల్లాలో 321 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఇప్పటికే ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభించడం జరిగిందని, రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా కొనుగోలు కేంద్రాలలో త్రాగునీరు, నీడ ఏర్పాట్లు చేయడంతో పాటు ఓ.ఆర్.ఎస్. అందుబాటులో ఉ 0చడం జరుగుతుందని తెలిపారు. ధాన్యం నిల్వకు అవసరమైన గోనె సంచులు, టార్పాలిన్లను అవసరం మేరకు సమకూర్చడం జరుగుతుందని తెలిపారు

వార్తా ప్రభ

# హైదరాబాద్

## సోషల్ రెస్పాన్సిబిలిటీలో సింగరేణి ఫస్ట్!!

● ప్రభావిత గ్రామాల అభివృద్ధి కంపెనీ లక్ష్యం
● 25 కోట్ల నిధులతో ర్యాపిడ్ గ్రావిటీ ఫిల్టర్ నిర్మాణం
● 30 లక్షలతో వివిధ అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే ● రామగుండం ఏరియా వన్ జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్





**పెద్దపల్లి/ గోదావరిఖని: ఏప్రిల్ 21 (వార్తాప్రభ ప్రతినిధి)** సింగరేణికి సోషల్ రెస్పాన్సిబిలిటీ ఫస్ట్ అని రామగుండం ఏరియా వన్ జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్ తెలిపారు. ఈ మేరకు సోమవారం సింగరేణి ప్రభావిత జనగామ గ్రామంలో 15 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన దోబీ ఘాట్, టాయిలెట్స్, వాటర్ ట్యాంక్, రెస్ట్ షెల్టర్, బోర్వెల్ తదితర అభివృద్ధి పనులను శిలాఫలకం ద్వారా రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ తో కలిసి జీఎం ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ..... ప్రభావిత గ్రామాల అభివృద్ధి కంపెనీ లక్ష్యం అని అన్నారు. సింగరేణి కార్మిక కుటుంబాల కోసం 25 కోట్ల నిధులతో ర్యాపిడ్ గ్రావిటీ ఫిల్టర్ నిర్మాణం చేపట్టినట్లు వివరాలు తెలియచేశారు. ఈ ఫిల్టర్ బెడ్ పూర్తి అయినట్లయితే సింగరేణి ఆర్జీవన్, ఆర్జీటూ, ఆర్జీత్రి ఏరియాలకు సరిపడా తాగునీటి సౌకర్యం లభిస్తుంది అని అన్నారు. అనంతరం జనగామ గ్రామంలో 15 లక్షల రూపాయలతో ఐకెపి కేంద్రం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వాటర్ సప్లయ్ పై ప్రత్యేక శ్రద్ధ, కార్యచరణ తీసుకోండి.

***వాటర్ బోర్డు జనరల్ మేనేజర్ కు కార్పొరేటర్ హమీద్ పటేల్ వినతి***



**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 21 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని వాటర్ బోర్డు జనరల్ మేనేజర్ బీ.బ్రిజేష్ ని కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ సోమవారం హఫీజ్ పేట్ లో వాటర్ డిపార్ట్మెంట్ కార్యాలయం లో కలసి కొండాపూర్ డివిజన్ పరిధిలో గల పలు సమస్యలు గూర్చిన వినతిపత్రాన్ని అందజేశారు.ఈ వినతిపత్రంలో ముఖ్యంగా గచ్చిబౌలి వడ్డరబస్తీ (రాజీవ్ నగర్)లో మరొక వాటర్ బూస్టర్ ఏర్పాటు చెయ్యాలని కోరటం జరిగింది.అదేవిదంగా అంజయ్య నగర్,సిద్దిక్ నగర్,ప్రేమ్ నగర్ బస్తిలలో వాటర్ సప్లై పై పలు రకాల పిర్యాదులు రావటం జరుగుతున్నదని, వాటిపై ప్రత్యేక శ్రద్ధ వహించాల్సిందిగా కోరారు.అవసరం అయితే వాటర్ సప్లై పై ప్రత్యేక కార్యాచరణ కార్యక్రమం రూపొందించాలని అధికారులకు కార్పొరేటర్ హమీద్ పటేల్ సూచించటం జరిగింది.నేటి వేసవి కాలంలో బస్తిలలో,కాలనీలలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి మంచి నీటి కొరత రాకుండా,సిబ్బందికి ప్రత్యేక సూచనలు,ఆదేశాలు జారీ చెయ్యాలని అన్నారు.అదేవిదంగా మంజూరు అయ్యి పెండింగ్ లో ఉన్న పలు వర్క్స్ యొక్క వివరాలు అడిగి తెలుసుకున్నారు.త్వరతగతిన పనులను పూర్తి చెయ్యాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో కార్పొరేటర్ హమీద్ పటేల్,జీఎం బ్రిజేష్, డిజీఎం శరత్ కుమార్ రెడ్డి,నరేందర్ రెడ్డి,మేనేజర్ విక్రమ్ రెడ్డి,అభిషేక్ రెడ్డి ఉన్నారు.

## లబ్ధిదారునికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 21 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ భూమిరెడ్డి కాలనీ వాసులు సుంకరి వెంకటేష్ అనే వ్యక్తి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ చికిత్సకు సరిపడా స్థోమత లేక కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ని సంప్రదించారు. ఇందుకుగాను వెంటనే ఆయన స్పందించి రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 45,000/- ల ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ని మంజూరు చేయించి సోమవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి చేతుల మీదగా ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును బాధిత కుటుంబ సభ్యునికి అందజేశారు.



# ఎడిటోరియల్

## జగన్ రాజ గురువుకు భారీ షాక్

వైసీపీ అధికారంలో ఉన్నపుడు ఆయన హవా ఒక్క రేంజిలో ఉండేది. ఆయన ఏకంగా నాటి సీఎం వైఎస్ జగన్ కి ఆధ్యాత్మిక గురువుగా వాసికెక్కారు. ఆయనే విశాఖ శ్రీ శారదా పీఠం స్వామీజీ స్వరూపానందేంద్ర మహా స్వామి. ఆయన అంటే జగన్ కి ఎంతో గురి. అంతే కాదు ఏకంగా వైసీపీ ప్రభుత్వంలోని పెద్దలంతా ఆయనకు భక్తులుగా ఉండేవారు.ఇక స్వామి ఏమి చెబితే అదే వేదవాక్కుగా వైసీపీ రాజ్యంలో నడచింది. విశాఖను రాజధానిగా చేసుకోమని తూర్పు నుంచి పాలిస్తే మంచి ఫలితాలు వస్తాయని జగన్ కి చెప్పింది కూడా స్వామీజీయే అని అప్పట్లో ప్రచారం కూడా పెద్ద ఎత్తున సాగింది. ఆ మాట మేరకే మూడు రాజధానులు అన్న నినాదాన్ని జగన్ అందుకున్నారని కూడా అంటారు.ఇవన్నీ పక్కన పెడితే స్వామీజీ వైసీపీ హయాంలో పీఠాలను అభివృద్ధి చేసే క్రమంలో భీమిలీలో ప్రభుత్వం విలువైన భూములను కట్టబెట్టింది. అలాగే తిరుమలలో కూడా పీఠం తరపున భవన నిర్మాణానికి కూడా అనుమతులు మంజూరు అయిపోయాయి. అయితే కూటమి ప్రభుత్వం వచ్చాక భీమిలీ భూములకు అనుమతులు రద్దు చేసింది.తిరుమలలో పీఠం తరపున నిర్మించిన భవనం అక్రమ నిర్మాణం అని తిరుమల తిరుపతి దేవస్థానం అంటోంది. దీంతో పాటుగా ప్రపంచ ఆరాధ్యనీయ మైన ఆధ్యాత్మిక కేంద్రం తిరుమలలో అక్రమ నిర్మాణాలపై కఠినంగా వ్యవహరించాలని కూడా టీడీపీ కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు శరవేగంగా చర్యలు తీసుకుంటోంది.ఈ క్రమంలో తాజాగా తిరుమలలోని విశాఖ శారదా పీఠం మఠానికి టీటీడీ నోటీసులు జారీ చేసింది. ఈ నోటీసులలోని సారాంశం ప్రకారం చూస్తే కనుక పదిహేను రోజులలో తిరుమలలోని శారదాపీఠం మఠం ఖాళీ చేసి భవనాన్ని టీటీడీకి అప్పగించాలని అధికారులు స్పష్టం చేశారు.ఇక చూస్తే కనుక గోగర్భం డ్యామ్ వద్ద శారదాపీఠం మఠం నిర్మాణంలో అవకతవకలు చోటుచేసుకున్నట్లు టీటీడీ అధికారులు గుర్తించారు. గత ప్రభుత్వ హయాంలో టీటీడీ నిబంధనలకు విరుద్ధంగా శారదాపీఠం మఠం నిర్మించినట్టు నివేదికలో పేర్కొన్నారు. దీంతో ఆ సదరు నివేదిక ఆధారంగా చేసుకుని శారదాపీఠం భవనం లీజు రద్దు చేయాలని టీటీడీ నిర్ణయించింది.ఇదిలా ఉంటే ఇంతకు ముందే ఈ పీఠం భవనం విషయంలో టీటీడీ ఒకసారి పీఠానికి షోకాజ్ నోటీసులను జారీ చేసింది. అయితే ఈ నోటీసుల మీద శారదాపీఠం న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. అయితే కోర్టు టీటీడీ బోర్డు నిర్ణయాన్ని సమర్థిస్తూ మార్గదర్శకాలు జారీ చేసింది. దీంతో ఇపుడు మరోసారి నోటీసులు పీఠానికి వెళ్ళాయి. మరి పీఠం నిర్వాహకులు ఏమి చేస్తారు అన్నది ఆసక్తికరంగా మారింది.

## వక్ఫ్ బోర్డునే రద్దు చేయండి

**వక్ఫ్ బోర్డ్ చట్టం మార్పుతో ఒరిగేదేమీ ఉండదు**
**కేంద్ర ప్రభుత్వానికి ముస్లిం పర్సనల్ లా బోర్డు ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు అల్తాఫ్ రజా సూచన**



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 21(వార్తా ప్రభ ప్రతినిధి) :వక్ఫ్ బోర్డు చట్టాన్ని కాదు వక్ఫ్ బోర్డు నే రద్దు చేయాలని, పేద ముస్లిం సమాజానికి ఉపయోగపడని వక్ఫ్ బోర్డు అవసరం లేదని కేంద్ర ప్రభుత్వానికి సూచించారుముస్లిం పర్సనల్ లా బోర్డు బోర్డ్ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు అల్తాఫ్ రజా.వందల సంవత్సరాల నుండి మా పూర్వికులకు సంబంధించిన భూములను 1958లో బలవంతంగా సర్వే చేసి 1962 గజిట్లో చేర్చి అప్పటి ప్రభుత్వం చేసిన తప్పుడు నిర్ణయాలతో మా భూములు రక్షిస్తామని మాయమాటలు చెప్పి దశలవారీగా చట్ట సవరణలు మాఫియాలకు అక్రమ దారులకు అనుకూలంగా మార్చుకున్నారని, పేదరికంతో ఇబ్బంది పడుతున్న ముస్లిం సమాజానికి.. ఏమాత్రం లాభం చేయని వక్ఫ్ వ్యవస్థ రద్దు ఎందుకు చేయకూడదు? అని అల్తాఫ్ రజా ప్రశ్నించారు.వక్ఫ్ బోర్డు పేద ముస్లిం ఆడపిల్లలకు పెళ్లిళ్ల కోసం కానీ పేద ముస్లింల చదువుల కోసం కానీ వారి సంక్షేమానికి ఉపయోగపడనప్పుడు అలాంటి వర్క్ బోర్డు వ్యవస్థ అవసరమా? అన్నారు.వక్ఫ్ బోర్డ్ అంటే ఏమిటి. ఎనామస్ బాడీ... సూపర్ రేసింగ్ అథారిటీ.. రాజకీయంతో ఎటువంటి సంబంధం లేని ముతవల్లీలు. న్యాయవాదులు మత గురువులు ప్రజలచే ఎన్నుకోబడిన ముస్లిం మైనార్టీ పార్లమెంట్ శాసన సభ్యులు కానీ మండలి సభ్యులు కానీ లేక మాజీలు గాని పార్టీలకు అతీతంగా ఎన్నుకోబడిన వ్యక్తుల మరియు ఐఏఎస్ ఐపీఎస్ మైనార్టీ వ్యక్తులు కమిటీ... ముస్లిం మైనార్టీలకు సంబంధించిన ఆస్తుల రక్షణ కొరకు నిర్ణయాలు తీసుకొటకు ఆక్రమణదారుల పై చర్యలు తీసుకొనుటకు మాత్రమే వక్ఫ్ బోర్డు వ్యవస్థను తీసుకురావడం జరిగిందని తెలిపారు.నిజంగా ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వక్ఫ్ వ్యవస్థను పూర్తిగా రద్దు చేయండి మా ఆస్తులు మాకు అప్పగించి మాకు పూర్తి హక్కు కల్పించండి . మా భూముల్లో మేమే పరిశ్రమలు పెట్టుకుంటాం పేద ముస్లింల సంక్షేమానికి దోహదపడే విధంగా చర్యలు తీసుకుంటాం అని అల్తాఫ్ రజా తెలిపారు

## అమ్మ అమృత వాక్కులు



దిక్కులేని పిల్లలను
విధి వంచిత వనితలను
పరిహాసం చేయరాదు
వయసులోన పెద్దలను
ఫలములిచ్చు తరువులను
చదువు చెప్పు గురువులను
అగౌరవపరచరాదు
భువిని తల్లిదండ్రులను
సాయపడిన మనుషులను
ప్రేమలొలుకు మనసులను
గుర్తుపెట్టుకోవాలిజి
కడుపు నింపు రైతులను
సరిహద్దు సైనికులను
పారిశుద్ధ్య కార్మికులను
సదా స్మరించుకోవాలి
మహిలో మహనీయులను

**-గద్వాల సోమన్న,**
ఎమ్మిగనూరు

## చెనికల వారి నాగర్పమ్మ కొలుపుల్లో పాల్గొన్న దారపనేని



**కనిగిరి ఏప్రిల్ 21 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం తూర్పు కోడిగుడ్లపాడు గ్రామపంచాయతీ పరిధిలోని పోతవరం గ్రామంలో తూర్పు కోడిగుడ్లపాడు మాజీ ఎంపీటీసీలు చెనికల పెదమాల కొండయ్య, శ్రీమతి వెంగమ్మ దంపతుల కుమారుడు నాగరాజు, కోడలు శివ జ్యోతి కుటుంబ సభ్యులు ఘనంగా సోమవారం నాగర్పమ్మ కొలుపులు నిర్వహించారు. ఈ కొలుపుల్లో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పాల్గొని నాగరపమ్మ దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొలుపుల కార్యక్రమం నిర్వహిస్తున్న చెనికల పెదమాల కొండయ్య కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ కొలుపుల కార్యక్రమంలో చెనికల చిన్న మాల కొండయ్య కుటుంబ సభ్యులు, చెనికల మాధవరావు కుటుంబ సభ్యులు, చెనికల నాగరాజు దంపతులు,డాక్టర్ నాగార్జున, రూప శ్రీ దంపతులు, మహేష్ బాబు దంపతులు, శివరామకృష్ణ దంపతులు, నూతలపాటి వెంకటేశ్వర్లు, రామ, లక్ష్మణ్, మానం మల్లికార్జున రావు అండ్ బ్రదర్స్, మానం వెంగళరావు, చెనికల కొండయ్య (కర్ణం) దంపతులు, మేకన బోయిన వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులు, డబ్బు కొట్టు కృష్ణయ్య కుటుంబ సభ్యులు, చెనికల నాగేశ్వరరావు కుటుంబ సభ్యులు, రవాణా చార్యులు కుటుంబ సభ్యులు, వెంకటయ్య కుటుంబ సభ్యులు, నాగయ్య కుటుంబ సభ్యులు, నాగినేని రమేష్ బాబు, గడిపూటి వెంకటేశ్వర్లు, తిరుపతయ్య, శ్రీరాములు, మిరియం సుబ్బరాయుడు, గురువయ్య, యర సింగ్ రాయుడు, దారపనేని నరసింహారావు, నూతంగి నరసింహారావు అండ్ బ్రదర్స్, అద్దంకి వారి కుటుంబ సభ్యులు, ఇండ్ల చెరువు వారి కుటుంబ సభ్యులు, చెనికల వారి కుటుంబ సభ్యులు భారీ సంఖ్యలో కొలుపుల కార్యక్రమంలో పాల్గొన్నారు. కొలుపుల కార్యక్రమంలో విచ్చేసిన నాగర్పమ్మ భక్తులకు చెనికుల వారి కుటుంబ సభ్యులు భారీ సంఖ్యలో ఘనంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## సర్కారీ బడుల్లో వృత్తి విద్య కోర్సులు

**● 9, 10, 11, 12 తరగతిలో విద్యార్థులు విద్యార్థులకు వృత్తి విద్య కోర్సుల్లో శిక్షణ ● ప్రధానోపాధ్యాయుడు బుజ్జయ్య ఆధ్వర్యంలో శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు ధ్రువీకరణ పత్రాలు అందజేత**





**సంగం, ఏప్రిల్ 21 (వార్తాప్రభ):** శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా రాష్ట్ర ప్రభుత్వం హైస్కూల్లో 9వ తరగతి నుండి ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు వృత్తి విద్యా కోర్సుల కోర్సులను ప్రవేశపెట్టింది. అందులో భాగంగా సంగం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు మరియు ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు వృత్తి విద్య కోర్సు నందు విద్యార్థులకు 10 రోజుల ఇంటర్న్‌షిప్ ట్రైనింగ్ కార్యక్రమాన్ని చేపట్టారని వృత్తి విద్య శిక్షకురాలు చంద్రగిరి శిరీష తెలిపారు. విద్యార్థులకు వైద్య సేవలపై అవగాహన శిక్షణ కల్పించారు. సమగ్ర శిక్ష వారి ఆదేశాలతో జరుగుతున్న ఈ తాత్కాలిక శిక్షణ తరగతులు జిబికేఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ప్రధానోపాధ్యాయుడు బుజ్జయ్య ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఈ శిక్షణ చాలా ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థి దశ నుండే విద్యతోపాటు పలు వృత్తి విద్య అంశాలపై అవగాహన కల్పించడం వల్ల విద్యార్థి చదువు పూర్తయ్య సమయానికి చాలా మేలు కలుగుతుందని ఆలోచనతో ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో హై స్కూల్ స్థాయిలో వృత్తి విద్య కోర్సులను అమలు చేస్తుందన్నారు. సంగం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు హెల్త్ ఎడ్యుకేషన్ మరియు ఎలక్ట్రానిక్ విభాగాలలో వృత్తి విద్యా కోర్సులు ఉన్నాయని విద్యార్థులకు ఇవి చాలా ఉపయోగకరంగా ఉంటాయన్నారు. ప్రస్తుతం హెల్త్ ఎడ్యుకేషన్ లో ఇంటర్న్‌షిప్ లో బాగంగా విద్యార్థులు అత్యవసర పరిస్థితుల్లో ఏ విధమైన ప్రాథమిక చికిత్సను అందించాలో, అలాగే ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న వైద్య విధానాలను, వైద్య పరికరాల గురించి స్థానికంగా ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి విద్యార్థులకు నేర్పించారని విద్యార్థులకు హెల్త్ ఎడ్యుకేషన్ నందు శిక్షణ ఇస్తున్న శిక్షకురాలు చంద్రగిరి శిరీష కృషి అభినందనీయమన్నారు. అలాగే శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు శిక్షణ పూర్తి అయినట్లు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

**సురక్షా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా మెడికల్ కాంప్**

## ప్రారంభించిన నగర పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు







**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నిత్యం విధులు నిర్వహిస్తూ పని వత్తిడిలో పడి తమ ఆరోగ్యాలను నిర్లక్ష్యం చేస్తుంటారు. వారికి ఆర్యోగ్య సమస్యలు తలెత్తిన నిరంతరం ఉద్యోగంలో కష్టపడుతన్న మహిళా పోలీసులకు ఉచితంగా మెడికల్ క్యాంప్ ను నిర్వహించాలనేమంచి ఉద్దేశంతో ఎన్.టి.ఆర్ జిల్లా నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు సూచనల మేరకు ఎన్.టి.ఆర్.జిల్లా సురక్షా కమిటీ కన్వీనర్ కె.వి.నరసయ్య ఆధ్వర్యంలో కానూరు లోని టాప్ స్టార్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారు నగరంలోని మహిళా పోలీసు సిబ్బందికి ఉచితంగా గర్భస్థ ముఖ ద్వారా క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్ మొదలైన 10 రకాల స్క్రీనింగ్ టెస్ట్ లను నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా అంధించారు.ఈ నేపధ్యంలో ఈ రోజు నగర పోలీసు కమిషనర్ సురక్ష కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత మెగా మెడికల్ క్యాంప్ ను ప్రారంబించారు.ఈ కార్యక్రమంలో డి.సి.పి.లు శ్రీమతి కె.జి.వి.సరిత, ట్రైనీ మనీషా, ఏ.సి.పి. శ్రీమతి స్రవంతి రాయ్, ఎన్.టి.ఆర్.జిల్లా సురక్షా కమిటీ కన్వీనర్ కె.వి.నరసయ్య , టాప్ స్టార్ హాస్పిటల్ ఏం.డి.తాతినేని శ్రీనివాస్ , హాస్పిటల్ డాక్టర్స్ మరియు 200 మంది మహిళా పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సంధర్భంగా నగర పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు మాట్లాడుతూ..... ముఖ్యంగా ఈ రోజు టాప్ స్టార్ యజమాన్యం ముందుకు వచ్చి మహిళా పోలీసు సిబ్బందికి ఇచ్చిన ఒక గౌరవంగా భావిస్తునట్లు, మహిళా పోలీసు సిబ్బంది చాలా క్లిష్ట పరిస్థితులలో సేవలందిస్తుంటారు. ఒక వైపు కుటుంబాని చూసుకుంటూనే, 24/7, 365 రోజులు నిరంతరం నిమఘ్నమై పోలీసు విధులు నిర్వహిస్తున్నారు. మహిళా సిబ్బందికి సమయం లేని సమయంలో మీరు గర్భస్థ ముఖ ద్వారా క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్ మొదలైన 10 రకాల స్క్రీనింగ్ టెస్ట్ లను నిర్వహించడం అనేది చాలా సంతోషకరంఅని తెలిపారు. ఈ కార్యక్రమం జరగడానికి సురక్షా కమిటీ కన్వీనర్ కె.వి.నరసయ్య చాలా సందర్భాలలో మాట్లాడుతూ పోలీసు సిబ్బందికి ఒక మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేధామని వారే చొరవ తీసుకుని ఏర్పాటు చేశారు వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ముఖ్యంగా సురక్షా కమిటీ చాలా వినూత్నంగా ముందుకు పోతుంది. ఎన్.టి.ఆర్.పోలీసు కమిషనరేట్ లో ప్రజల్లో ఒక సేఫ్టీ కల్చర్ ని రోపొందించే బాగంగా పలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఇప్పటి వరకు నగరంలో 3000 సి.సి.కెమెరాలను ఏర్పాటు చేసుకోగలిగాం. ఆ సి.సి.కెమెరాల హెల్త్ చూసుకోవడానికి ఒక కార్యక్రమం చేయదలిచాం. సమాజంలో సేఫ్టీ కల్చర్ ని రోపొందించాలంటే పోలీసులలో కూడా సేఫ్టీ కల్చర్ ఉండాలని భావించి టాప్ స్టార్ యజమాన్యంతో మాట్లాడి ఈ మంచి కార్యక్రమం ఏర్పాటు చేయడం చాలా సంతోషం. ఈ అవకాశాన్ని నగరంలోని ప్రతి ఒక్క మహిళా పోలీసు సిబ్బంది అవకాశాన్ని వినియోగించుకుని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇటువంటి ఖరీదైన టెస్ట్ లను చేస్తున్న హాస్పిటల్ యజమాన్యం వారికి ధన్యవాదాలు తెలిపారు.

## భూపతి ఆనందరావు మృతి పార్టీకి తీరని లోటు

**పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయం కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్**



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)**బీజేపీ నేత భూపతి ఆనందరావు (65) ఆదివారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ టీడీపీ నాయకులు వడ్డాది రమణ,ఎన్డీఏ కూటమి నేతలతో కలిసి వించిపేటలోని వారి నివాసానికి వెళ్లి భూపతి ఆనందరావు భౌతిక కాయానికి పుష్పాంజలి ఘటించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ భూపతి ఆనందరావు మృతి పార్టీకి , కుటుంబానికి తీరని లోటన్నారు.వారి కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా అండగా ఉంటామని ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ తెలిపారు.

## పిళ్ళా సుదర్శన్ ఆధ్వర్యంలో చంద్రబాబు జన్మదిన వేడుకలు




**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 21 :(వార్తా ప్రభ ప్రతినిధి):** ముఖ్యమంత్రి, తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు చంద్రబాబు 75వ పుట్టినరోజు వేడుకలు ఆదివారం 37 డివిజన్ టిడిపి అధ్యక్షులు పిళ్ళాసుదర్శన్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సుదర్శన్ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబు తోనే సాధ్యమని కొనియాడారు. చంద్రబాబు ఆధ్వర్యంలో అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలు రాష్ట్రంలో అమలు జరుగుతున్నాయని ఆయన వివరించారు. విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ చిన్ని నాయకత్వంలో తాము చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా సామరంగం చౌక్ దగ్గర కేక్ కటింగ్, స్వీట్లు పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి అమర కృష్ణ , టిడిపి నాయకులు సోలంకి రాజేంద్ర కుమార్ జైన్, మరుపిళ్ళ తిరుమలేష్ , 37వ డివిజన్ కమిటీ సభ్యులు మెండి జ్యోతి, అడ్డూరి లక్ష్మణ ,పుప్పాల రమణ , మెండి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## పశ్చిమ నియోజకవర్గ పరిధిలో పరుగులు తీస్తున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన





**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో అభివృద్ధి పనులు పరుగులు తీస్తున్నాయి.48 వ డివిజన్ లో రూ 15 లక్షల నిధులతో చేపడుతున్న సీ సీ రోడ్లు, మురుగు కాలువలు, మెట్ల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, కూటమి నేతలతో కలిసి సోమవారం శంకుస్థాపన చేశారు. గండి మహాలక్ష్మి వీధి రోడ్డులో సీ సీ రోడ్డు, సచివాలయం కొండ ప్రాంతంలో మెట్లు కాలువలకు రూ 15 లక్షల నిధులతో శంకుస్థాపనచేశారు.ఈ సందర్భంగా కూటమి నేతలు మాట్లాడుతూ ఎమ్మెల్యే సుజనా చౌదరి పశ్చిమ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తున్నారన్నారు.ప్రతి డివిజన్ లో అవసరమైన అభివృద్ధి పనులు యుద్ధప్రాధిపదికన చేపడుతున్నారని అన్నారు.అభివృద్ధి పనులతో పాటు మౌలిక వసతుల కల్పనకు సుజనా చౌదరి పెద్దపీట వేస్తున్నారని అత్తలూరి పెదబాబు తెలిపారు కార్యక్రమంలో ఎన్డీఏ కూటమినేతలు వేమిన నాగరాజు, దేవిన హరిప్రసాద్,దుక్కా దుర్గారావు, నారం కుర్మారావు ఏఈ ప్రసాద్, డీ ఈ మాధవి తదితరులు పాల్గొన్నారు.

## క్రియా ధ్యాన సాధనతో ఒత్తిడి దూరం.





**విజయవాడ పశ్చిమ, ఏప్రిల్ 21:(వార్తా ప్రభ ప్రతినిధి)** నిత్యం ధ్యానం, యోగ సాధన ద్వారా ఒత్తిడి తీవ్రతను తగ్గించుకోవటం ఎంతో సులభమని ప్రముఖ వ్యక్తిత్వ వికాస శిక్షకురాలు తుమ్మూరి దీప్తి అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల కంప్యూటర్ విభాగం ఆధ్వర్యంలో సైన్స్ ఆఫ్ వెల్ బీయింగ్ అండ్ మైండ్ ఫుల్ నెస్ అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న దీప్తి మాట్లాడుతూ విద్యార్థులు మొబైల్ వాడకం మితిమీరటం వల్ల మానసిక ఒత్తిడి పెరగటంతో పాటు నరాలకు సంబంధించిన వ్యాధుల బారిన పడే ప్రమాదం అధికంగా ఉందన్నారు. దీనివల్ల ఏకాగ్రత, జ్ఞాపకశక్తి తగ్గి చదువులో రాణించలేరన్నారు. బ్రీతింగ్ ఎక్సర్స్ సైజ్, చైతన్య క్రియా ధ్యానం సాధన చేయడం ద్వారా మెదడు క్రియలను అదుపులోకి తీసుకురావచ్చున్నారు. మెదడులో కలిగే వివిధ ఆలోచనల్ని సానుకూల దృక్పథాన్ని పెంచే సాధనామార్గాలు గా ఎలా తీర్చిదిద్దుకోవచ్చో వివరించారు. శ్వాస నియంత్రణ పద్ధులు, క్రియా యోగ, ప్రాణిక్ హీలింగ్ అంశాలను ప్రయోగ పూర్వకంగా విద్యార్థులకు వివరించారు. ఈ కార్య క్రమంలో హిందూ హై స్కూల్స్ కమిటీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి. నారాయణ రావు, ప్రిన్సిపల్ డాక్టర్ జి. కృష్ణవేణి, వైస్ ప్రిన్సిపల్ పి. ఎల్. రమేష్, డాక్టర్ ఎం.వేంకటేశ్వరరావు, కంప్యూటర్ డిపార్ట్మెంట్ హెడ్ పి. రవీంద్ర పాల్గొన్నారు.

# మందిని తినేవాడ్ని వదిలి, మంచి చేసేవాళ్ళ కాళ్లకు బంధాలు వేస్తే సమాజానికి మంచి ఎలా జరుగుతుంది.

- ఖర్మ ఏంటంటే ఆర్థిక నేరస్తులు ఉత్తమోత్తముల్లా చలామణి అవుతున్నారు.
- ఈ 420 ఆర్థిక నేరగాళ్లు చిట్‌ఫండ్ ముసుగులో తిరుగుతున్న చీటర్లు
- సీనియర్ రాజకీయ నాయకులు పోతిన వెంకట మహేష్



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఒక మామూలు వ్యక్తి 1 లేక 2 వాయిదాలు చెల్లించకపోతే నేరస్థుడు కానీ 4 వ్యక్తులు 1000 కోట్లు కొట్టేస్తే మాత్రం మనకు సరేనా? ఇదేం న్యాయం?? అంటూ సీనియర్ రాజకీయ నాయకులు పోతిన వెంకట మహేష్ ప్రశ్నించారు. సుమారు రూ 150 కోట్ల ఆర్థిక నేరానికి పాల్పడిన ఓ వ్యక్తి చేస్తున్న దారుణాలపై పోతిన మహేష్ సోమవారం ఉదయం పాతబస్తీలో ఆయన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మోసాలకు వ్యతిరేకంగా ప్రజల్ని మేల్కొల్పడమే ప్రజలకు కుచ్చుటోపి పెట్టి, బోర్డు తిప్పేసి, బలాదూర్ తిరుగుతూ ఎవరన్నా మాకు ఇవ్వాల్సిన డబ్బులు ఇవ్వమని అడిగితే స్పందన లేకుండా, బెదిరింపులకు పాల్పడుతూ 600 కుటుంబాల నుంచి సుమారు 150 కోట్ల రూపాయలు పైగా కొట్టేసి ఆస్తులు కొనుక్కుని బ్లాక్మెయిలింగ్ చేస్తున్న ఈ ఆర్థిక అనకొండ పేరు కూరపాటి సత్యనారాయణ అలియాస్ కూరపాటి సత్యం.కూరపాటి సత్యం చీటీలు మరియు ఫైనాన్స్ పేరుతో 300-400 మంది చీటీ ఖాతాదారులకు మరియు 200 మంది డిపాజిట్ దారులను మోసం చేసి 150 కోట్ల రూపాయల ఆర్థిక కుంభకోణానికి పాల్పడి గత నాలుగు సంవత్సరాలుగా చీటీలు వేసిన వారికి మరియు డిపాజిట్ దారులకు డబ్బులు చెల్లించకుండా కరోనా లాంటి విపత్కర సమయంలో కూడా కోట్ల రూపాయల ఆస్తులను ప్రజల డబ్బులతో తన పేరు మీద తన కుమారుడి పేరు మీద తన కుటుంబ సభ్యుల పేరు మీద కొనుగోలు చేసి 600 కుటుంబాల జీవితాల ఆర్థిక పరిస్థితిని చిన్నాభిన్నం చేస్తూ తాను తన కుటుంబం మరికొంతమంది మాత్రమే బాగుండాలని మోసం చేస్తూ మాయమాటలు మాట్లాడుతూ అందరికీ అబద్ధాలు చెబుతూ మోసపూరితంగా నడుచుకుంటున్న కూరపాటి సత్యం ఆస్తులను తక్షణమే జప్తు చేసి ఇతని భారీ నుండి చీటీ ఖాతాదారులను మరియు డిపాజిట్ దారుల భవిష్యత్తు ఆర్థిక ప్రయోజనాలను కాపాడవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామని ఆయన డిమాండ్ చేశారు. కూరపాటి సత్యనారాయణ మరియు అతని కుమారుడు రాజా మాకు 30 సంవత్సరాల అనుభవం ఉంది మేము మంచి వాళ్ళం అని మాయ మాటలు చెబుతూ అందరినీ బురిడీ కొట్టించారు చాలామంది డబ్బులు చెల్లించమని ఒత్తిడి చేస్తే ఆస్తులు అమ్మి చెల్లిస్తానని గత నాలుగు సంవత్సరాలుగా అందర్నీ మోసం చేస్తున్నాడు ఆస్తులను మార్కెట్ ధర కన్నా అధిక ధరకు చెబుతూ కావాలని కుట్రపూరితంగా అమ్మకం చేసేందుకు ఇష్టపడడం లేదు చాలామందికి నేను ఆస్తులు అమ్మడానికి సిద్ధంగానే ఉన్నానని కొనేవారు ముందుకు రావడంలేదని డ్రామా మాటలు మాట్లాడుతున్నాడన్నారు. ఇతను ఐపీ పెట్టేందుకు కూడా ప్రయత్నం చేస్తున్నారని చాలామంది డిపాజిట్ దారులు ఖాతాదారుల ఆందోళన ఉంది కాబట్టి అధికారులను ఒక్కటే ప్రార్థిస్తున్నాం తక్షణమే ఇతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నాం. ఇతని మీద చర్యలు తీసుకోకపోతే మరొక అగ్రి గోల్డ్, సంకల్ప సిద్ది ఫైనాన్స్ కంపెనీ లాగా ప్రజలు మోసపోతారు.కొరపాటి సత్యనారాయణ మరియు ఇతను కుమారుడు రాజా 25 కోట్లు 15 కోట్లు 10 కోట్ల రూపాయల విలువైన ఆస్తులను కొట్టేయాలని కుట్రతో కొంతమందితో చేతులు కలిపి వారికి తనకా రిజిస్ట్రేషన్లు మరియు రిజిస్ట్రేషన్లు చేసి ఆస్తులను కాపాడుకొని కొంత మొత్తం వాళ్ళకి ఇచ్చి డబ్బు మొత్తం కొట్టేయాలని చూస్తున్నాడు.పశ్చిమ నియోజకవర్గంలో ఒక ప్రముఖ ట్రస్ట్ ఆస్తిని కూడా ఇతను కొనుగోలు చేశాడు దీనిపై కూడా అధికారులు ప్రత్యేక దర్యాప్తు చేయాలి అమ్మే అధికారం ట్రస్ట్ గాని కొనుగోలు చేసే అవకాశం ఇతనికి కానీ లేదు ఈ వ్యవహారంపై ట్రస్ట్ మరియు ట్రస్టు సభ్యులు చేసిన వ్యవహారంపై వారు చేసిన సంతకాలపై అందులో వారు మార్కెట్ వ్యాల్యూకు సబ్ రిజిస్టర్ వేల్యూకు తేడా డబ్బులను ఏం చేశారన్న విషయంపై కూడా అధికారులు ప్రత్యేక దృష్టి సారించి దర్యాప్తు చేయాలి. ఆ వివరాలను కూడా అధికారులకు పూర్తిస్థాయిలో అందజేస్తామన్నారు.కరోనా లాంటి విపత్కర సమయంలో వెయ్యి రూపాయల కోసం సామాన్య ప్రజలు అల్లాడిపోతే ఇతను మాత్రం 10 కోట్ల రూపాయల ఆస్తులను పివిపి మాల్స్ సందులో ఒక కమర్షియల్ కాంప్లెక్స్ లో 10 కోట్ల రూపాయల ఆస్తులను కొనుగోలు చేశాడు అవి నేటికీ రిజిస్టర్ కాలేదన్నారు. అదేవిధంగా మూలపాడు వద్ద నాలుగున్నర ఎకరాల 30 కోట్ల రూపాయలు విలువ చేసే భూమిని కూడా కేవలం 3 కోట్ల రూపాయల లోపే రిజిస్టర్డ్ తనకా చేశారు, పడమటలో 600 గజాల విలువైన 12 కోట్ల రూపాయల నాలుగు బిల్డింగులు, రామాలయం వద్ద ఒక ఇల్లు ఇబ్రహీంపట్నం పరిసర ప్రాంతాల్లో విలువైన ఖాళీ స్థలాలు గొల్లపూడి వద్ద రెసిడెన్షియల్ కాంప్లెక్స్ లో ఉన్న పది అపార్ట్మెంట్లు బంగారం వెండి నగదు ఇవే కాకుండా ఇతను చుట్టాలు బంధువులు వద్ద ఒంగోలు జిల్లాలో కూడా బినామీ పేర్లతో ఆస్తులు కొనుగోలు చేశారని సమాచారం ఉంది.ఈ వ్యవహారాన్ని ఏదో రకంగా సర్దుబాటు చేసి 600 కుటుంబాలకు అన్యాయం చేసేలా ఒక ఆడిటర్ కొంతమంది రాజకీయ నాయకులతో కలిసి చక్రం తిప్పుతున్నారన్నారు.ఈ వ్యవహారానికి చాలామంది అన్ని పార్టీలకు సంబంధించిన రాజకీయ నాయకులు కూడా వత్తాసు పలుకుతున్నారు మీరందరూ ఒళ్ళు దగ్గర పెట్టుకోవాలి ఈ వ్యవహారం ఏమైనా తేడా జరిగితే మీ అందరికీ వీపు విమానం మోతే....గోవిందరాజుల సత్రం ట్రస్ట్ ఇనాం భూమి వ్యవహారం కూడా లోతుగా పరిశీలిస్తున్న సమాచారం సేకరిస్తున్నాం ఇది ట్రస్ట్ ఆస్తి అయి తాకట్టు పెట్టి వందల కోట్ల రూపాయిలు బ్యాంకు దగ్గర నుంచి రుణం తీసుకుంటే తప్పనిసరిగా దీని మీద పోరాటం చేస్తాం.భావేష్ జైన్ సోలంకి కూడా పెద్ద ఎత్తున ప్రవేట్ చిట్ఫండ్ మహేంద్ర జ్యువెలరీ మరియు రియల్ ఎస్టేట్ పేరుతో 150 నుంచి 200 కోట్ల రూపాయలు సేకరించి ప్రజలను నానా ఇబ్బందులు గురిచేసి తాను మాత్రం విలాసవంతమైన జీవితం గడుపుతున్న ఇతని వ్యవహారం కూడా ప్రజలకు పూర్తిస్థాయిలో తెలియజేస్తానన్నారు.

## కార్పొరేటర్ల విజ్ఞాన యాత్ర బస్సును జెండా ఊపి ప్రారంభించిన నగర మేయర్ శ్రీమతి రాయన భాగ్యలక్ష్మి



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)**దక్షణాది రాష్ట్రాలలోని వివిధ నగరపాలక సంస్థల యందలి అభివృద్ధిని అధ్యాయానం చేయుటకు నగరపాలక సంస్థ ఫ్లోర్ లీడర్ వెంకట సత్యనారాయణ పర్యవేక్షణలో నగరపాలక సంస్థ కార్పొరేటర్ల విజ్ఞాన యాత్రకై బయలుదేరిన బస్సును నగర మేయర్ శ్రీమతి రాయన భాగ్యలక్ష్మి జెండా ఊపి ప్రారంభించారు. ఈ బృందంలో 24 మంది వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ, 17 మంది తెలుగుదేశం కూటమి సభ్యులు, ఇరువురు కో-ఆప్టేడ్ మెంబర్ల లతో పాటుగా యాత్ర సమన్వయకర్తలు బి. కరుణాకర్ బాబు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, రజియా షాబినా, పి. ఆర్. ఓ మరియు ముగ్గురు సహాయక సిబ్బంది బృందంలో ఉన్నారు. సదరు కార్పొరేటర్ల బృందం 22వ తేదిన బెంగుళూరు మున్సిపల్ కార్పొరేషన్, 23వ తేదిన మైసూర్ మున్సిపల్ కార్పొరేషన్, 26వ తేదిన మధురై మున్సిపల్ కార్పొరేషన్, 28వ తేదిన నాగర్ కోయిల్ (కన్యాకుమారి) మున్సిపల్ కార్పొరేషన్, 29వ తేదిన త్రివేండ్రం మున్సిపల్ కార్పొరేషన్ మరియు మే 3వ తేదిన కోచ్చిన్ నగరపాలక సంస్థ లలో చేపట్టిన అభివృద్ధి మరియు వివిధ ప్రాజెక్ట్ ల పరిశీలన మరియు ఆయా నగరాలలో ప్రజలకు అందించు సంక్షేమ పథకముల అమలు విధానము తదితర అంశాలను అధ్యయనం చేస్తారు.

## పోలీస్ కమిషనర్ వారి కార్యాలయంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో "100" ఫిర్యాదులు.



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రజాసమస్యల సత్వర పరిష్కారం కోసం "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుండి 13.00 గంటల వరకు ఎన్. టి. ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయంలో నిర్వహించడం జరుగుతున్న విషయం తెల్సిందేఈ నేపధ్యంలో ఈ సోమవారం పోలీస్ కమిషనర్ వారి కార్యాలయంలో ఎన్.టీ.ఆర్.జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఆదేశాలు మేరకు డి.సి.పి. ఏ.బి.టి.ఎస్.ఉదయారాణి "ప్రజా సమస్యల పరిష్కార వేదిక"( పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం) కార్యక్రమాన్ని నిర్వహించి బాధితులు నుండి వివిధ సమస్యలకు సంబంధించి మొత్తం 100 ఫిర్యాదులపై భాదితులతో మాట్లాడటంతో పాటుగా, దివ్యాంగులు, వృద్ధుల వద్దకు నేరుగా వెళ్లి వారి సమస్యలు గురించి అడిగి తెలుసుకుని వాటిని త్వరితగతిన పరిష్కరించాలని ఫోన్ ద్వారా సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ లతో మాట్లాడి సత్వరమే చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.ఈరోజు అందిన ఫిర్యాదుల్లో భూవివాదాలకు, ఆస్తి వివాధాలకు, నగదు లావాదేవీలకు సంబంధించినవి 48, భార్యాభర్తలు, కుటుంబ కలహాలకు సంబంధించినవి 18, మహిళా సంబంధిత నేరలకు సంబంధించి 9, మరియు వివిధ మోసాలకు సంబంధించినవి 11, కొట్లాటకు సంబంధించినవి 2, ఇతర చిన్న చిన్న వివాదాలు సమస్యలకు, సంఘటనలకు సంబంధించినవి 12, మొత్తం 100 ఫిర్యాదులును స్వీకరించారు.ఈ కార్యక్రమంలో డి.సి.పి. ఏ.బి.టి.ఎస్.ఉదయారాణి , ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొని ఫిర్యాదులు పరిష్కరించుటలో సహకారాన్ని అందించారు.

## 48 వ డివిజన్ టిడిపి అధ్యక్షులు పేరాబత్తుల రమణ ఆధ్వర్యంలో చంద్రబాబు జన్మదిన వేడుకలు



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 21 : (వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని స్థానిక 48 డివిజన్ టిడిపి అధ్యక్షులు పేరాబత్తుల రమణ ఆధ్వర్యంలో ఆదివారం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 75వ పుట్టినరోజు వేడుకలు చిట్టినగర్ సెంటర్ లోని రమణ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. తొలుత చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కేకు కట్ చేసి ప్రజలకు స్వీట్లు, మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పేరాబత్తుల రమణ మాట్లాడుతూ విజయవాడ ఎంపీ కేశినేని శివనాద్ (చిన్ని) , తెలుగుదేశం నాయకులు బుద్ధ వెంకన్న , ఎంఎస్ బేగ్, నాగుల్ మీరా సారధ్యంలో తాము చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించామన్నారు. పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అని ఆయన కొనియాడారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన వెంటనే వృద్ధాప్య పింఛన్ 4000 చేశారని,ప్రతి పేదవాడి ఆకలి తీర్చాలని ఉద్దేశంతో అన్న క్యాంటీన్ లు ఏర్పాటు చేశారనీ , ఉచితంగా ఏడాదికి మూడు వంట గ్యాస్ సిలిండర్ లను అందిస్తున్నారని వివరించారు. అమరావతి అభివృద్ధి కోసం, పోలవరం నిర్మాణం కోసం తదితర అనేక అభివృద్ధి పనుల కోసం ఆయన నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలు కల్పన కోసం నూతన కంపెనీలను ఆహ్వానిస్తూ ఆహ్వానిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు ఉప్పాడి రాము, ఎస్.కె నాగూర్ , ఎస్.కె. సుభాని, పఠాన్ అక్బర్, ఎస్ కె. ఖాజా, పొన్నాడ రాము, గూడేల రాంబాబు, నేర్జి పోలయ్య, నేర్జి రామారావు, మాగం రమేష్, రాయన రాజా, పేరాబత్తుల వీరకుమార్, తెలుగుదేశం మహిళా నాయకురాళ్లు పేరాబత్తుల రాజేశ్వరి, ఈది పార్వతి, ఇలి పిల్ల లక్ష్మి, దాసరి నాగమణి ,బొంత సీత, వీర్ల రమణమ్మ ,లింగం వాణి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీనివాస కల్యాణ మహదాశ్వీరచనంతో ముగిసిన మూడు రోజుల శ్రీ గీతా మందిర మహా సంప్రోక్షణ కుంభాభిషేకం

*చివరి రోజున కల్యాణోత్సవానికి హాజరైన శ్రీ వ్యాసాశ్రమ పీఠాధిపతి శ్రీ పరిపూర్ణానందగిరి స్వామి మూడు రోజులపాటు ఆధ్యాత్మిక శోభను సంతరింప చేసుకున్న నున్న మండలం*



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ రూరల్ మండలం నున్నలోని శ్రీ గీతా మందిరంలో మూడు రోజుల పాటు జరిగిన మహా సంప్రోక్షణ కుంభాభిషేకం ఆధ్యాత్మిక శోభను పురస్కరించుకుంది. శ్రీ శ్రీనివాస కల్యాణ మహదాశీర్వచనంతో మూడు రోజుల మహా సంప్రోక్షణ కుంభాభిషేకం కార్యక్రమాలు సోమవారం ఘనంగా ముగిశాయి. ఈ పవిత్ర కార్యక్రమం దైవిక కలయికను చూసేందుకు, దీవెనలు పొందేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు నున్నకు తరలివచ్చారు. తిరుపతి సమీపంలోని ఏర్పేడు శ్రీ వ్యాసాశ్రమానికి చెందిన పీఠాధిపతి శ్రీ పరిపూర్ణానందగిరి స్వామి, ఉత్తరాదికారి శ్రీ అసంగానందగిరి స్వామి, వేద పండితుడు రొంపిచర్ల దత్త కుమార్‌తో ఆధ్వర్యంలో వైదిక సంప్రదాయాలను పాటిస్తూ వేద పండితులు శ్రీ శ్రీనివాస కల్యాణ మహదాశీర్వచనం నిర్వహించారు. మూడు రోజుల కార్యక్రమాలలో భాగంగా శ్రీ గీతా మందిరంలో ప్రతిష్ఠించిన శ్రీకృష్ణుడికి విశేష అలంకారాలు చేసి పవిత్రమైన పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వీటిలో విష్వక్సేన పూజ, పునహవాచన, అగ్నిధ్యానం, నిత హోమం, ఉత్త హోమం మరియు మహా పూర్ణాహుతి ఉన్నాయి. ఈ పూజా కార్యక్రమాలు పూర్తయిన భక్తులకు దర్శనంతోపాటు శ్రీకృష్ణునికి నైవేద్యాలు సమర్పించే అవకాశం కల్పించారు. స్వామివారిని దర్శించుకునేందుకు ఎలాంటి రద్దీ లేకుండా ఉండేందుకు నిర్వాహకులు నిర్ణీత క్యూ లైన్లను ఏర్పాటు చేశారు. శ్రీ గీతామందిర మహా సంప్రోక్షణ కుంభాభిషేకం ముగిసిన అనంతరం శ్రీ పరిపూర్ణానందగిరి స్వామి విశ్వాసం, ధర్మం, భక్తి శక్తి అనే అంశాలను ఉద్ఘాటిస్తూ స్ఫూర్తిదాయకమైన భక్తి ప్రసంగాన్ని అందించారు. సానుకూల ఆలోచనలతో నిండిన జీవితాలను గడపాలని, ఆనందాన్ని దైవిక బహుమతిగా స్వీకరించాలని చెప్పారు. ప్రతి జీవిలో దైవత్వం ఉంటుందని, భగవంతునిపై అచంచలమైన విశ్వాసం ఉంచే వారు కాపాడబడతారని ఆయన తెలియజేశారు. ఆధ్యాత్మిక మార్గదర్శకత్వం విశేష పాత్రను హైలైట్ చేస్తూ, నిజమైన భక్తుడు గురువుకు కీర్తిని తెచ్చిపెట్టేవాడని, గురుదేవుల నుండి విశ్వాసులకు ఆశీర్వాదాలు ప్రవహించేలా చూస్తాడని పేర్కొన్నాడు. ఈ సందర్భంగా శ్రీ గీతా మందిర భక్తబృందం 'అన్న సంతర్పణ' నిర్వహించింది. ఇదిలావుండగా, మూడు రోజుల వేడుకలను సజావుగా పూర్తి చేసేందుకు నున్న రూరల్ పోలీసులు భద్రతా చర్యలు చేపట్టటంతోపాటు చివరి రోజున గ్రామంలోని శ్రీ గీతా మందిరం ప్రాంతంలో ట్రాఫిక్ మళ్లింపును అమలు చేశారు. ఈ పవిత్ర కార్యక్రమంలో విజయవాడ రూరల్ తహశీల్దార్ బి.సుగుణ, నున్న రూరల్ పోలీస్ స్టేషన్ (పాయకాపురం) ఇన్‌స్పెక్టర్ పి కృష్ణమోహన్, ఆంధ్రప్రదేశ్ గ్రామ పంచాయతీ కార్యదర్శుల సంఘం ప్రధాన కార్యదర్శి జిటివి రమణ, నున్న పంచాయతీ కార్యదర్శి డి శ్రీనివాసరావు సహా స్థానిక ప్రముఖులు విచ్చేశారు.సోమవారం విజయవాడ సమీపంలోని నున్నలో శ్రీ వ్యాసాశ్రమ పీఠాధిపతి శ్రీ పరిపూర్ణానందగిరి స్వామి, ఉత్తరాధికారి అసంగానందగిరి స్వామి, అర్చక స్వామి రొంపిచర్ల దత్త కుమార్ ఆధ్వర్యంలో వేదపండితులు శ్రీ శ్రీనివాస కళ్యాణ మహదాశీర్వచనం నిర్వహించారు.విజయవాడ సమీపంలోని నున్నలో మూడు రోజుల పాటు సాగిన గీతా మందిరం మహా సంప్రోక్షణ కుంభాభిషేకం ముగింపు సందర్భంగా సోమవారం జరిగిన శ్రీ శ్రీనివాస కళ్యాణ మహదాశీర్వచనం కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## శివ దుర్గ సేవా ట్రస్ట్ వృద్ధాశ్రమంలో పుట్టినరోజు వేడుక. అన్నదాన కార్యక్రమం.

*కృత్తివెన్ను గ్రామస్తులు, జెస్సిక్ సాలెం బాబు చాందిని ప్రియ, తనిష్క సాలోమి సహకారంతో*



**కలిదిండి ఏప్రిల్ 21 (వార్తా ప్రభ)**ఈరోజు ఏలూరు జిల్లా, కైకలూరు నియోజకవర్గం,కలిదిండి మండలం,పేదలంక గ్రామంలో ఉన్న శివ దుర్గ సేవా ట్రస్ట్ వృద్ధాశ్రమంలో పుట్టినరోజు వేడుక ఘనంగా జరిగింది. కృతి వెన్ను గ్రామమునకు చెందిన జెస్సిక్ సాలెం బాబు పుట్టినరోజు సందర్భంగా, పాప చాందిని ప్రియ, మరియు తనిష్క సాలోని సహకారంతో తల్లిదండ్రులు శివ దుర్గ సేవా ట్రస్ట్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రెండు పూటలా మంచి పలహారాలు అందించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో శివ దుర్గ సేవా ట్రస్ట్ డైరెక్టర్ పంతగాని వెంకటేశ్వరరావు సూచనల మేరకు,శివ దుర్గ సేవా ట్రస్ట్ ప్రెసిడెంట్ దుగ్గిరాల సమూయేలు రాజు పాల్గొని వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దుగ్గిరాల సముయేలు రాజు మాట్లాడుతూ ఈ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినందుకు, జెసిక్ సాలెం బాబు, చాందిని ప్రియ, తనిష్క షాలోమి లకు వారి కుటుంబస్తులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. వృద్ధులకు ఈ విధంగా సహాయం చేయడం మంచి విషయమని ఇలాంటి కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరు పాల్గొవాలని అన్నారు.

## భోగవల్లి శ్రీధర్ కుటుంబానికి అండగా ఉంటాం

*ఎమ్మెల్యే సుజనా చౌదరి సహకారం మరువలేనిది*
*బిజేపీ రాష్ట్ర సంఘటన ప్రధాన కార్యదర్శి మధుకర్ జీ*
*ఎన్టీఆర్ జిల్లా బిజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్*





**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)** భోగవల్లి శ్రీధర్ కుటుంబానికి అండగా ఉంటామని బీజేపీ రాష్ట్ర సంఘటన ప్రధాన కార్యదర్శి మధుకర్ జీ ,ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ అన్నారు .ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన భారతీయ జనతా పార్టీ ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి భోగవల్లి శ్రీధర్ కు బీజేపీ నేతలు, కుటుంబ సభ్యులు, మిత్రులు, శ్రేయోభిలాషులు సోమవారం నివాళులర్పించారు. ఈనెల 17 న కన్నుమూసిన శ్రీధర్ సంతాప సభను భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించగా బీజేపీ రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్ జీ , మీడియా కోఆర్డినేటర్ పాతూరి నాగభూషణం, ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్, పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ , మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ బాజీ, ముప్పల సుబ్బయ్య తదితరులు పాల్గొని శ్రీధర్ కు శ్రద్ధాంజలి ఘటించారు.మధుకర్ జీ మాట్లాడుతూ పదవికి వన్నెతెచ్చిన వ్యక్తి భోగవల్లీ శ్రీధర్ అని కొనియాడారు.అందరినీ చిరునవ్వుతో పలకరించే శ్రీధర్ మా మధ్య లేకపోవడం బాధాకరమన్నారు.భారతీయ జనతా పార్టీ శ్రీధర్ కుటుంబానికి అండగా ఉంటుందన్నారు. అడ్డూరి శ్రీరామ్ మాట్లాడుతూ 25 సంవత్సరాలుగా చిత్తశుద్ధితో, అంకితభావంతో పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వ్యక్తి శ్రీధర్ అన్నారు. విద్యార్థి దశ నుంచి ఏబీవీపీలో కీలక పాత్ర పోషించి అంచలంచెలుగా ఎదిగారని గుర్తు చేశారు. ఆయన అనారోగ్యానికి గురైనప్పుడు ఎమ్మెల్యే సుజనా చౌదరి అందించిన సహకారం మరువలేనిదన్నారు. చివరి నిమిషం వరకు పార్టీ ఆశయాలు సిద్ధాంతాల కోసం పనిచేసినభోగవల్లీ శ్రీధర్ కుటుంబానికి అండగా ఉంటామన్నారు.ఈ సందర్భంగా శ్రీధర్ తో తముకున్న అనుబంధాన్ని బీజేపీ నేతలు గుర్తు చేసుకున్నారు.కార్యక్రమంలో బీజేపీ నేతలు నూతలపాటి బాల, బబ్బూరు శ్రీరామ్, మాదల రమేష్, అవ్వారు బుల్లబ్బాయి , పోతిన భేసు కంటేశ్వరుడు , ఆర్ముగం, ఉప్పలపాటి శ్రీనివాసరాజు, కోలపల్లి గణేష్, పీయూష్ దేశాయ్, పచ్చిపులుసు ప్రసాద్, పైలా సురేష్ ,బి ఎస్ కే పట్నాయక్, సోమేశ్వరరావు, కందుల సుబ్రహ్మణ్యేశ్వర రావు, దేవిన హరిప్రసాద్, దొడ్ల రాజా, పగడాల కృష్ణ, వై విశ్వేశ్వరరావు, ఎర్ర సునీత, బొమ్మదేవర రత్నకుమారి, కర్రి నాగలక్ష్మి, షర్మిల, తదితరులు పాల్గొని సొకతప్త హృదయంతో శ్రీధర్ కు శ్రద్ధాంజలి ఘటించారు.

## ప్రతి సమస్యకు శాశ్వతమైన పరిష్కారం అందించాలి

*విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర*




**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర సోమవారం ఉదయం ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్లో సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను అధికారులతో నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ప్రజల సమస్యలను వేగంగా, సమర్థవంతంగా పరిష్కరించడం నగరపాలక సంస్థ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఫిర్యాదులపై వెంటనే స్పందించడంతో పాటు, వాటికి శాశ్వత పరిష్కారం కనుగొనడంపై అధికారులకు సూచనలు ఇచ్చారు. సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో 19 ఫిర్యాదులు అందగా అందులో పట్టణ ప్రణాళిక సంబంధించినవి 13, ఇంజనీరింగ్ 3 , రెవెన్యూ సంబంధించినవి 3, మొత్తం కలిపి 19 ఫిర్యాదులను అందుకున్నారు అధికారులు.ఈ కార్యక్రమంలో చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ రెవెన్యూ జి సృజన, సూపరిండెంటింగ్ ఇంజనీర్లు పి.సత్యనారాయణ, పి సత్యకుమారి, ఇన్చార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాల్ కృష్ణ నాయక్, రీజినల్ ఫైర్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ రామ్మోహన్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి సోమశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అగ్రికల్చర్ ఇంటర్ షిప్ పూర్తి చేసిన విద్యార్థినులకు సర్టిఫికెట్లు



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 21 (వార్తా ప్రభ ప్రతినిధి):** వృత్తి విద్యా శిక్షణలో భాగంగా అగ్రికల్చర్ ఇంటర్ షిప్ పూర్తిచేసిన విద్యార్థినులకు సోమవారం సర్టి ఫికెట్లు అందజేశా రు. మూలపాడు జడ్పీ హైస్కూల్ లో 2024 - 25 విద్యా సంవత్సరానికి 10వ తరగతి విద్యార్థినులు ఇటీవల అగ్రికల్చర్ ఇంటర్ షిప్ పూర్తి చేశారు. వారికి హెచ్ఎం డేవిడ్ రాక్ ఫెల్లర్, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, వృత్తివిద్య కోర్సుల ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, నాన్సీ, సీఆర్ పీడీ నాగేశ్వరావు, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పేదల జీవనోపాధి మార్గాలను కూటమి ప్రభుత్వం బలోపేతం చేస్తోంది

**అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్**
**నియోజకవర్గంలో రూ.ఐదు లక్షల 38 వేలతో పశువుల కోసం పద్నాలుగు నీటి తొట్టెలు నిర్మాణం**



**కోడూరు, ఏప్రిల్ 21 (వార్త ప్రభ) :**గ్రామీణ ప్రాంత పేదల జీవనోపాధి మార్గాలను కూటమి ప్రభుత్వం బలోపేతం చేస్తోందని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. సోమవారం సాయంత్రం కోడూరు మండలం రామకృష్ణాపురం శివారు ఊటగుండంలో పల్లె పండుగ 2025-26 కార్యక్రమం ద్వారా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు రూ.38,551లతో నూతనంగా నిర్మించిన పశువుల నీటి తొట్టెను ప్రారంభించారు. రామకృష్ణాపురంలో ఉపాధి నిధులు రూ.2,30,000తో లబ్ధిదారుడు గొరిపర్తి శ్రీనివాసరావు నిర్మించుకున్న మినీ గోకులంను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశు పోషకులకు ప్రోత్సాహం అందించేందుకు గేదెలు, గొర్రెలు, మేకల పోషకుల కోసం ఇప్పటికే అనేక మినీ గోకులాలు నిర్మించినట్లు తెలిపారు. దీంతోపాటు తీర గ్రామాల్లో మూగ జీవాల దాహం తీర్చేందుకు కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పశువుల నీటి తొట్టెల నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా అవనిగడ్డ నియోజకవర్గంలో రూ.ఐదు లక్షల 38 వేలతో పశువుల కోసం పద్నాలుగు నీటి తొట్టెలు నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. వీటిలో ఇప్పటికే ఐదు తొట్టెల నిర్మాణం పూర్తి కాగా, మరో తొమ్మిది తొట్టెల నిర్మాణం కొనసాగుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రాజెక్టు కమిటీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు, ఎంపీడీఓ జీ.సుధా ప్రవీణ్, పంచాయతీ ఈఓ కొక్కిలిగడ్డ ఏడుకొండలు, కూటమి నాయకులు అద్దంకి పాండురంగారావు, ముద్దినేని చంద్రరావు, పూతబోయిన కరుణ కుమార్, కొల్లి వెంకటేశ్వరరావు (చినబాబు), ఏపీఓ రవికుమార్, రైతులు పాల్గొన్నారు.

# గన్నవరంలో డ్రైనేజీ సమస్య పరిష్కారానికి చర్యలు- యార్లగడ్డ





**గన్నవరం : ఏప్రిల్ 21 వార్తా ప్రభ ప్రతినిధి**గన్నవరం పట్టణంలోని డ్రైనేజీ సమస్య పరిష్కారానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అధికారులు ఆదేశించారు. గన్నవరం శాసనసభ్యుని కార్యాలయంలో గన్నవరం మండల అధికారులతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. గన్నవరంలో డ్రైనేజీ సమస్య మొత్తానికి శాశ్వత పరిష్కారం చూపే విధంగా ప్రతిపాదనలు తయారు చేయాలని సూచించారు. క్లోజ్డ్ సీసీ డ్రైన్స్ నిర్మాణానికి ఎస్టిమేట్స్ తయారు చేయాలని ఆదేశించారు. గన్నవరం నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దే కార్యక్రమం లో భాగంగా గ్రీనరీ, డ్రైన్స్, మరియు రోడ్ల అభివృద్ధికి త్వరితగతంగా చర్యలు తీసుకోవాలని కోరారు. గన్నవరం గ్రామం అంతా పర్యటించి హైవే నుండి గ్రామంలోకి రోడ్లు అనుసంధానం, మరియు హైవే కి ఇరువైపులా ఉన్న డ్రైన్స్ శుభ్రం చేయించి , గ్రీనరీ ఏర్పాటు చేసి గన్నవరం మోడల్ పంచాయతీ అయ్యేలాగా అధికారులు కలసికట్టుగా పనిచేయాలని ఆదేశించారు. గన్నవరం గ్రామంలో విధులన్నీ పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీ అధికారులను యార్లగడ్డ ఆదేశించారు. గన్నవరం గ్రామం పై పూర్తి అవగాహన కలిగిన పదవీవిరమణ చేసిన ఈఈ అక్కినేని వెంకటేశ్వరరావు, సమాజసేవకులు విజయ్ కుమార్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమీక్ష సమావేశానికి ఎండివో స్వర్ణలత, తహసీల్దార్ శివయ్య, గ్రామీణ నీటిసరఫరా అధికారులు, రెవెన్యూ అధికారులు, గన్నవరం పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో చేరికలు పెంచేందుకు యుటిఎఫ్ ప్రచారం

**చిత్తలూరు ఆదురుపల్లి గ్రామాల్లో క్యాంపెయిన్ చేసిన ఉపాధ్యాయులు**



**చేజర్ల ఏప్రిల్ 21 (వార్తాప్రభ)** యుటిఎఫ్ ఆధ్వర్యంలో చేజర్ల మండలంలోని చిత్తలూరు మరియు ఆదురుపల్లి గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేర్పింపునకు ఉపాధ్యాయులు భారీగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని తల్లిదండ్రులతో సమావేశమై పాఠశాలల్లో అందుబాటులో ఉన్న నాణ్యమైన సదుపాయాలను వివరించారు. ప్రభుత్వం ప్రతి 45 మంది విద్యార్థులకు నలుగురు ఉపాధ్యాయులను 60 మంది విద్యార్థులు ఉన్నచోట ఐదుగురు ఉపాధ్యాయులను నియమించడం తరగతి కోసమే ఒక ఉపాధ్యాయుడిని ఏర్పాటు చేయడం. అలాగే ప్రతి గ్రామ పంచాయతీలో ఆదర్శ పాఠశాలల స్థాపన వంటివి విద్యారంగానికి గణనీయమైన పురోగతిగా పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ కరపత్రాలను పంచారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ బృందంతో పాటు పలువురు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు. పిల్లల భవిష్యత్తు దృష్ట్యా ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న నాణ్యమైన విద్యను వినియోగించుకోవాలని తల్లిదండ్రులను కోరారు.

# అంగన్వాడీ 11వ కేంద్రం లో పల్లలు, ఎత్తు, బరువు గురించి వివరణ



**పెనుగంచిప్రోలు, ఏప్రిల్ 21( వార్త ప్రభ)** ఐసిడిఎస్, చిల్లకల్లు ప్రాజెక్టు.అధికారిని సిడిపిఓ లక్ష్మీ భార్గవి ,నాగమణి ఆదేశాల మేరకు సూపర్వైజర్ ఉషారాణి ఆధ్వర్యంలో పెనుగంచిప్రోలు అంగన్వాడీ 11వ కేంద్రం నందు ఏడవ పౌష్టికాహార పక్షోత్సవాలు కార్యక్రమం ఆదివారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా గర్భవతులకు, బాలింతలకు సున్నా నుంచి ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు ఎత్తు తక్కువ మరియు బరువు తక్కువ ఉన్న పిల్లలకు, అంగన్వాడీలో ఇచ్చే పౌష్టికాహారంతో పాటు అదనపు పౌష్టికాహారాన్ని పిల్లలకి అందించుకోవాలని తగిన జాగ్రత్తల గురించి ఎత్తు బరువులు గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఎంఎస్కేలు ఏఎన్ఎంలు,ఆశాలు, లబ్ధిదారుల యొక్క తల్లిదండ్రులకు, భర్తలకు అత్త ల కు సీమెం, ప్రోటోకాల్ పై అవగాహన కల్పించడం జరిగింది.



# నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ మరియు ఉద్యోగాల కల్పన

***శిక్షణా కాలంలో భోజన, వసతి, యూనిఫామ్ అందజేత***
***రాష్ట్రంలోని యువతకు ఉద్యోగాల పండుగ***
***గుణపాటి దీపక్ రెడ్డి, చైర్మన్, సీడాప్***



**విజయవాడ, ఏప్రిల్ 21 వార్తా ప్రభ ప్రతినిధి**రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ నిరుద్యోగ యువతకు పెద్దఎత్తున సీడాప్ ఆధ్వర్యంలో నైపుణ్య శిక్షణ అందించటంతోపాటు వారికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని సీడాప్ చైర్మన్ గుణపాటి దీపక్ రెడ్డి ఒక ప్రకటనలో సోమవారం తెలియజేశారు.. దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన పథకం ద్వారా శిక్షణను అందిస్తున్నామన్నారు. 18 నుంచి 35 సంవత్సరాల వయస్సు కలిగిన గ్రామీణ నిరుద్యోగ యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. శిక్షణా కాలంలో వారికి ఉచితంగా భోజనంతోపాటు వసతి, యూనిఫామ్ మరియు కోర్స్ మెటీరియల్ అందిస్తామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని యువతకు 20 లక్షల ఉద్యోగావకాశాల కల్పనే ధ్యేయంగా పనిచేస్తున్నారని, అందులో భాగంగా సీడాప్ కూడా తనవంతు పాత్రిని నిర్వహిస్తుందన్నారు. ఒక వైపు డీఎస్సీ ద్వారా వేల ఉద్యోగాలు ఇంకోపక్క సీడాప్ ద్వారా నైపుణ్య శిక్షణ పొందిన తరువాత లక్షల్లో ఉద్యోగాలు కల్పిస్తున్నామన్నారు. ఇందుకోసం చాలా కంపెనీలతో ఒప్పందాలు చేసుకున్నామన్నారు. శిక్షణ అనంతరం ఆయా కంపెనీల్లో ఉద్యోగాలు పొందే వీలు ఏర్పడుతుందన్నారు. ఈ అవకాశాలను రాష్ట్రంలోని యువత అందిపుచ్చుకుని ఉద్యోగ అవకాశాలు పొందాలని కోరుచున్నామని ఆ ప్రకటనలో తెలియజేశారు. కోర్స్ మరియు శిక్షణా కేంద్రాల వివరాలకు ఈ క్రింది లింక్ నుక్లిక్‌చేయగలరు. https:// seedap.ap.gov.in/ SEEDAP/CoursesInCenter. aspx.. మరిన్ని వివరాలకు 0866-2571125, 80088 79191

# రజకులకు సామాజిక రక్షణ చట్టం ఏర్పాటు చెయ్యాలి

- రజకుల సమస్యల పరిష్కారం కోసం నిరంతర పోరాటం
- ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం 7 వ రాష్ట్ర మహాసభలో తీర్మానం



**ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 21(వార్తా ప్రభ ప్రతినిధి):** ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం7 వ రాష్ట్ర మహాసభ సోమవారం నాడు ఇబ్రహీంపట్నం రింగ్ రోడ్డ ముత్తవరపు వెంకటేశ్వరరావు స్వర్ణ దేవి కళ్యాణమండపంలో నిర్వహించారు. ఈ మహాసభ కు రాష్ట్ర వ్యాప్తంగా ప్రతినిధులు పాల్గొన్నారు. 14 జిల్లాల నుంచి ప్రతినిధులకు పాల్గొ చర్చల్లో రజకుల సమస్యలు చర్చించారు. మహాసభలో 14 తీర్మానాలను ఆమోదించారు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మన్నూరు భాస్కరయ్య నివేదికను ప్రవేశ పెడుతూ రజకులకు సామాజిక రక్షణ చట్టం ఏర్పాటు చేస్తానన్న ప్రభుత్వం బీసీ లందరికీ రక్షణ కల్పిస్తామని చెప్పి గత 11 నెలల నుండి హామీల అమలకు ఎలాంటి చర్య చేపట్టలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా 19 జిల్లాల్లో సంఘం రాష్ట్రవ్యాప్తంగా అనేక రజక సమస్యల పైన ఆందోళన పోరాటాలు కొనసాగిస్తున్న సంఘం అని,మహిళలు పై,రజకుల పైన జరిగిన దాడులు అరికట్టేందుకు అట్రాసిటీ చట్టం ఏర్పాటు చేయాలని చెరువులు గుంటలు రజకులకే పూర్తి హక్కు కల్పించాలని. జీవో నెంబర్ 27 ప్రకారం వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న దోబీ పోస్టులు భర్తీ చేసి రజక యువతీ యువకులకు ఉపాధి కల్పించాలని. రజక వృత్తిదారులకు సిటీ కేంద్రాల్లో మోడ్రన్ ధోబి గార్డ్స్ ఏర్పాటు చేయాలని. జీవో నెంబర్ 26 ప్రకారం ప్రతి జిల్లాలో రజక సంక్షేమ కమిటీ ఏర్పాటు చేసి వృత్తిదారుల సమస్యల పరిష్కరించాలని. రజక కార్పొరేషన్ ద్వారా విధివిధానాలను నిర్ణయించి కనీసం (1000)కోట్ల రూపాయలతో వృత్తిదారుల అభివృద్ధి -సంక్షేమానికి ఖర్చు చేయాలని ,50 సంవత్సరాలు వయసు నిండిన ప్రతి రజక వృత్తిదారునికి వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేయాలని ఈ ప్రధానమైనటువంటి అంశాలు కాక మరో( 9) తొమ్మిది సమస్యల పైన చర్చలు జరిపామని ఆయన అన్నారు. పై తీర్మానాలు అమలు కొరకు రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళనకు సిద్ధమవుదామని పిలుపునిచ్చారు. ఈ మహాసభ లో అధ్యక్షులు, గురు శేఖర్,వల్లభాపురం వెంకటేశ్వరరావు, మడక రాజు,లింగాల నిర్మలమ్మ, వ్యవహరించగా,కోనేటి రాజు,రేకుల గుంట అంకయ్య,మల్లేశ్వరం ఈశ్వరరావు పాల్గొన్నారు.

# బాబు గారే నాకు స్ఫూర్తి... డాక్టర్ హసీమ్ బేగ్



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)** నవ్యాంధ్ర నిర్మాత, అమరావతి రూపశిల్పి, రాష్ట్రాన్ని పురోగతి వైపు నడిపించడంలో అహర్నిశలు పరుగులు పెడుతూ ఏడుపదుల వయసులో నవ యువకుడిలా పనిచేస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు మచిలీపట్నం 15వ డివిజన్లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర తెలుగు యువతఉపాధ్యక్షులు డాక్టర్ హసీమ్ బేగ్ నిరుపేదలతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ హసీం బేగ్ మాట్లాడుతూ ఏ ఒక్క పేదవాడు ఆకలితో ఉండకూడదు అనే ఉద్దేశ్యముతో రాష్ట్రవ్యాప్తంగా అన్నా క్యాంటీన్లను ఏర్పాటు చేసి పేదల ఆఖరి తీరుస్తున్న చంద్రబాబు నాయుడు నూరేళ్లు ఆరోగ్యంతో ఉండాలని ప్రతి పేదవాడు కోరుకుంటాడని డాక్టర్ హసీం బేగ్ అన్నారు. గత ప్రభుత్వం పేదలను విస్మరించి నిరుపేదల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్ లను మూసి వేయించాడని తమ ప్రభుత్వం పేదల పక్షాన నిలబడుతుందని, నిరుపేదల అవసరాన్ని గుర్తించి తీరుస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పుట్టినరోజు పండుగ పురస్కరించుకుని మచిలీపట్నం 15వ డివిజన్లో నిరుపేదలకు నిత్యవసర సరుకులను పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని డాక్టర్ హసీం బేగ్అన్నారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గొర్రెపాటి గోపీచంద్ మాట్లాడుతూ నగరంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడంలో డాక్టర్ హసీం బేగ్ ముందు ఉంటారని స్ఫూర్తి ప్రదాత అమరావతి నిర్మాణాన్ని శరవేగంగా పూర్తి చేయడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేస్తున్న కృషి చాలా గొప్పదని ఆ నాయకుడు పుట్టినరోజు పేదల సమక్షంలో జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు లియాస్ పాషా, 48 వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పివి ఫణి కుమార్, గవర్నమెంట్ హాస్పిటల్ మాజీ డైరెక్టర్ అబ్దుల్ అజీమ్, వాడపల్లి మహేష్, వెంకట దాసు, ఎస్.కె అక్బర్, 15వ డివిజన్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# రేషన్ డీలర్లు వీఆర్వోలతో ఎమ్మార్వో సమావేశం

***రేషన్ కార్డుదారులు ఈ కేవైసీ పూర్తి చేయించుకోవాలి... తహసీల్దార్ బి మురళి***



**చేజర్ల ఏప్రిల్ 21 (వార్తాప్రభ)** మండల పరిధిలోని రేషన్ కార్డుదారులకు ఈకేవైసి పూర్తి చేయు విషయమై తహసీల్దార్ చేజర్ల బి.మురళి మండలములోని అందరు రేషన్ డీలర్లు విఆర్ఓ లతో సమావేశం నిర్వహించినారు. మండలంలో 29678 మంది సభ్యులు ఉండగా 27395 మందికి ఈకేవైసి గతంలో పూర్తి అయినదనియు, ప్రస్తుతం మండల పరిధిలో 2940 మందికి ఈకేవైసి పెండింగ్ ఉండగా అందులో 1112 మంది మాత్రమే ఈకేవైసి చేపించుకున్నారు. ఇంకనూ 1828 మందికి ఈకేవైసి జరగలేదు. కావున ఈకేవైసి పెండింగ్ ఉన్న వారి వివరాలు స్థానిక డీలర్ విఆర్ఓ వద్ద లభ్యంగా ఉన్నవి. సంబంధిత కార్డుదారులు సంప్రందించి ఈకేవైసి చేయించుకోవాలని తెలిపినారు. బయో మెట్రిక్ సమస్య ఉన్నవారు ఆధార్ సెంటర్ నందు ఆధార్ అప్డేట్ చేయించుకొని తదుపరి ఈకేవైసి పూర్తి చేసుకోవాలని తెలిపినారు. ఈ సమావేశంలో సివిల్ సప్లైస్ డి.టి ఐ.రవి వి ఆర్ ఓ లు పాల్గొన్నారు.

కొత్త దారిలో... విజయ విహారానికి తిరుగులేని ఫార్ములా కనిపెట్టి, నాటక పరిషత్ ను విజయవంతంగా నిర్వహించిన

# గుడివాడ కృష్ణా ఆర్ట్స్ కళా పరిషత్.







ఆంధ్ర నాటక కళా పరిషత్తు నాటక పోటీలుతో కళకళలాడిన గుడివాడ పట్టణం 60 ఏళ్ల నుండి నిశ్శబ్దాన్ని కౌగలించుకొని తొంగుంది. యశోద ముంగిట మౌనంగా నిలిచిన రెండు తాడి చెట్లను చిన్ని క్రిష్ణుడు వచ్చి నేలకూల్చి శాపవిమోచనం ప్రసాదించినట్లు గుడివాడ కళాసంస్థలు, కళాకారుల శాపాన్ని బాపుతూ 60 ఏళ్ల తర్వాత శ్రీ కృష్ణ ఆర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ గుడివాడలో కళా పరిషత్ నాటక ప్రదర్శనలు పోటీలు నిర్వహణకు నడుం కట్టి నిస్తేజమూ నిశ్శబ్దం అనే తాడి చెట్లను ఉపాధ్యాయుల రూపంలో నేలమట్టం చేసి మళ్ళీ గుడివాడ నాటక వైశిష్ట్యం వైభవానికి ప్రాణం పోయడం అందరి ప్రశంసలు అందుకుంది. ఈ నాటక పండుగల వేడుకలకు రాష్ట్రం నలుమూలల నుండి అభినందనలు అందించేందుకు అనేక మంది మహాత్ములు వచ్చారు. ఈ సారి పోటీలలో కొత్త రుచిని చూపిస్తూ ప్రదర్శనలకు ఒక వేదిక, పురస్కారాలకు మరో వేదిక నిర్మించి ఆశ్చర్యం గొలిపారు. ఇందువల్ల రెండు లాభాలు జరిగాయి. ఒకటి నాటక ప్రదర్శన పూర్తి కాగానే పురస్కార వేదిక ఓపెన్ అవుతుంది. నటీనటుల సత్కారం, ప్రశంసలు, బహుమతులు పురస్కార వేదిక పై జరిగిపోతూ ఉంటాయి. అక్కడ ప్రదర్శనల వేదిక పై తరువాత నాటకం రంగం అంతా ఎలాంటి ఇబ్బందీ లేకుండా ఫ్రీగా జరిగిపోతూ ఉంటుంది. ఇక పురస్కార వేదిక పై సమాజంలోని వివిధ రంగాలలో ప్రముఖులకు వ్యక్తిగత గుర్తింపు సన్మానం పురస్కారం ఏర్పాటు వలన ప్రేక్షకులకు పసందైన కాలక్షేపం. నాటకం గ్యాప్ తెలియదు. పైగా ఉద్విగ్నంగా సాగే గొప్ప గొప్ప విజేతలకు పురస్కారాలు కనుక వారి జీవితాల్లో నిండిన విశేష సద్గుణాలు, ప్రత్యేకతలు, రాజకీయ సామాజిక ప్రముఖుల ఉద్వేగ ప్రసంగాలు కొత్త సంబరం ఇస్తుంది. అప్పుడే గంటన్నర గడిచి ఆకలి దాహం వేసింది అనిపిస్తే ఆహూతులకు అక్కడే ఓపెన్ ఉచిత టిఫిన్ కౌంటర్, చల్లని మంచినీళ్ళు ఇటు రా...ఇటు రా రమ్మని కమ్మని వేడి వేడి టిఫిన్ పొట్టలో పడుతుంది. ఇక తిరుగేముంది. ఇంతలో అరగంట గడిచిపోయి నెక్స్ట్ నాటిక ఇహీహీ అంటూ ప్రేక్షకుల్ని పలకరించేస్తుంది. హాయిగా హార్ట్ ఫుల్ గా ఎంజాయ్ చేస్తూ మూడు నాటికలు నాలుగు పురస్కారాలు, రెండు రకాల టిఫిన్లు, ఆరు గ్లాసుల ఐస్ నీళ్ళు అమ్మ కడుపు చల్లగా శరీరాన్ని మంచి నాటికలతో మనసుని రంజింప చేస్తూ... మళ్ళీ రేపు ఎన్ని పనులున్నా నాటకాలు మాత్రం మిస్ కాకుండా ఉండే మ్యాజిక్ ఏదో నాటకాలు జరిగే పొట్టి శ్రీరాములు మున్సిపల్ హైస్కూల్ మైదానంలో కి అడుగులు పరుగులు తీస్తాయి. ఏప్రిల్ 18,19, 20 తేదీల్లో గుడివాడలో అంగరంగ వైభవంగా జరిగిన కృష్ణా ఆర్ట్స్ కళా పరిషత్ నాటక ప్రదర్శనలు పోటీలు బహు రంజకంగా జరిగాయి. ఆఖరి రోజున సమస్త రంగాల్లో యువత పాత్ర అవసరాన్ని గుర్తించి " సామాజిక సేవలో యువత పాత్ర" అనే అంశంపై పదునైన చర్చ జరిగింది. డాక్టర్ పొట్లూరి వంశీ సభా సమన్వయంలో నేటి యువత మనోభావాలు ఎలా ఉన్నాయో... వారిని ఏ విధంగా ప్రభావితం చేస్తూ సమాజ శ్రేయస్సు కోసం మనసు మళ్ళించాలో మంచి చర్చ చేశారు. కృష్ణా ఆర్ట్స్ కళా పరిషత్ నాటికలలో నటించిన 35 ఏళ్ల లోపు యువతీ యువకులకు వెయ్యి రూపాయలు ప్రోత్సాహకాలు, ట్రావెల్ బ్యాగ్ లు అందించారు. ఈ చర్చలో పాల్గొన్న వారిలో నాతో పాటు డా పొట్లూరి వంశీ, డాక్టర్ శ్యాం కుమార్, డాక్టర్ నవీన్ కుమార్, గుత్తికొండ సుబ్బారావు, మాటూరి రంగనాథ్, వంగా శ్రీనివాస్ (వంశీ), డాక్టర్ భరద్వాజ శర్మ, నూజివీడు విద్యాసంస్థలు పిన్నమనేని కుమార్ తదితరులు పాల్గొన్నారు. రోటరీ క్లబ్, లయన్స్ క్లబ్, జేసీస్ చాప్టర్, ఇతర యువ క్లబ్ విభాగాలు కల్గిన సంస్థలన్నీ వాటిని మూసివేయడం తగదని, ఇదివరకు కళాశాలలో సిద్ధాంత చర్చలు సభలు జరిగేవని ఇప్పుడు ర్యాంకులు తప్ప పిల్లలకు సమాజం గురించి చెప్పేవారు లేరని అన్నాను. నేడు యువత సేవ చేయడానికి ఊరికే కాకుండా మాకు ఫైనాన్స్ లాభం ఏమిటి? టాస్క్ ఏమిటి, సర్టిఫికెట్ ఇవ్వాలి వంటి డిమాండ్ లు రావడం పై డాక్టర్ వంశీ మంచి సమన్వయం చేశారు. ఈరోజుల్లో ఇంతమంది ప్రేక్షకులను రప్పించి కూర్చోబెట్టి నాటకాలు చూసేలా చేయడం ఎంత గ్రేట్ అన్నారు విజయవాడ నుంచి వచ్చి నాటకాలు చూసి వెళ్ళిన మిత్రులు ఆడిటర్ చలసాని బంకించంద్ర.

**- డా ఎమ్మెస్వీ సత్యనారాయణ బాబు (కపర్ది).**

# మట్టి నమూనా సేకరణకు రైతులు సహకరించండి



**చేజెర్ల ఏప్రిల్ 21 (వార్తాప్రభ)** మండలంలోని రైతులు 2025-26 సంవత్సరానికి 810 మట్టి నమూనాల సేకరణ లక్ష్యంగా నిర్ణయించుకొని మండలంలోని ప్రతి రైతు సేవా కేంద్రంలో 50 నుంచి 60 మట్టి నమూనాలు సేకరించుటకు నిర్ణయించడం అయినది. ఇందుకు సంబంధించి ఆయా రైతు సేవ కేంద్రంలోని గ్రామ వ్యవసాయ సహాయకులు మట్టి నమూనాలు సేకరిస్తారు. నమూనా సేకరించేటప్పుడు రైతు పొలము ఫోటో మరియు రైతుతో సెల్ఫీ జియో కోఆర్డినేట్స్ తో తీసుకొని యాప్ లో అప్లోడ్ చేస్తారు. రైతులు తమ పొలంలోని మట్టి నమూనాలను సేకరించుటకు సహకరించాలని మండల వ్యవసాయ శాఖ అధికారి శశిధర్ రైతులను కోరారు. అలాగే ప్రత్యామ్నాయ పంటల గురించి కూడా వివరించడం జరిగింది.

## ఆల్ ఇండియా సాఫ్ట్ బాల్ పోటీలకు ఏఎన్ఆర్ కళాశాల విద్యార్థులు



**గుడివాడ,ఏప్రిల్ 21 (వార్తాప్రభ) :** కృష్ణ విశ్వవిద్యాలయం అంతర్ కళాశాల సాఫ్ట్ బాల్ పురుషుల పోటీలు ఈనెల 19, 20 తేదీలలో శ్రీకృష్ణవేణి డిగ్రీ కళాశాల పోరంకి విజయవాడలో జరిగినాయి. ఈ పోటీల్లో ఏ.ఎన్.ఆర్ కళాశాల జట్టు ద్వితీయ స్థానం సాధించింది. ఈ జట్టులోని క్రీడాకారులు జి. భార్గవ్ , బీఎస్సీ ఎం.పీ.సీ.ఎస్ తృతీయ సంవత్సరం, టీ.ప్రభు కుమార్ రాజు , బీకాం తృతీయ సంవత్సరము , జి .కోటేశ్వరరావు , బిఎస్సి కెమిస్ట్రీ తృతీయ సంవత్సరము డి. శివశంకర్ బీఎస్సీ కెమిస్ట్రీ ద్వితీయ సంవత్సరం. విద్యార్థులు అత్యధిక విశేష ప్రతిభ కనబరిచి ఆల్ ఇండియా సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికయ్యారని వీరు కృష్ణా విశ్వవిద్యాలయ తరఫున సాఫ్ట్ బాల్ జట్టు కు ప్రాతినిథ్యం వహిస్తారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి .జె .ఎస్ .కుమార్ తెలియజేశారు ఈ సందర్భంగా కళాశాల పాలకవర్గ ప్రెసిడెంట్ యల్. ఆర్కే. ప్రసాదు, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కె. ఎస్ . అప్పారావు,విద్యార్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ బి.ఎస్.ఎస్ .పద్మజ ఫిజికల్ డైరెక్టర్ వీర్ల గోపి మరియు అధ్యాపకులు అధ్యాపకత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన అగ్నిమాపక శాఖ వారోత్సవాలు..





**గుడివాడ,ఏప్రిల్ 21 (వార్తాప్రభ) :** ప్రస్తుత వేసవి సీజన్ లో అగ్ని ప్రమాదాల నియంత్రణపై ప్రజలు అవగాహన కలిగి ఉంటూ, ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన చర్యలపై అప్రమత్తంగా ఉండాలని డిఎస్పి ధీరజ్ వినీల్ సూచించారు. సోమవారం స్థానిక అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అగ్నిమాపక వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో డి.ఎస్.పి ధీరజ్ వినిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అగ్నిమాపక శాఖ పరికరాలు, యంత్రాలను డీఎస్పీ పరిశీలించారు. అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు మరియు విపత్కర సందర్భాలు తలెత్తినప్పుడు తీసుకునే తక్షణ చర్యలను ఫైర్ ఆఫీసర్ ఆంజనేయులు మరియు అగ్నిమాపక సిబ్బంది డిఎస్పీకి వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ మరియు అగ్నిమాపక శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**అగ్నిప్రమాదాలపై అవగాహన సదస్సు.. :** అగ్నిప్రమాదాల వారోత్సవాల్లో భాగంగా ఆదివారం స్థానిక అగ్నిమాపక కేంద్రములో అగ్నిప్రమాదాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో అగ్నిప్రమాదములు జరిగినప్పుడు ఎటువంటి చర్యలు తీసుకోవాలి, వివిధ ప్రదేశాలలో అగ్నిప్రమాదములు ఏ విధముగా సంభవించుటకు అవకాశము కలదో తెలియజేసి అకస్మాత్తుగా ఎలక్ట్రికల్ ఫైర్స్ జరిగినపుడు తీసుకోవలసిన జాగ్రత్తలు తెలిపారు. అగ్నిమాపక పరికరముల వాటి వియోగము పై అవగాహన కల్పించి, తగు సూచనలు చేశారు. ఈ అవగాహన సదస్సులో గుడివాడ టూ టౌన్ పోలీసు స్టేషన్ సి.ఐ. నాగ ప్రసాద్, ఎస్సైలతో పాటు గుడివాడ రూరల్ సి.ఐ ఎస్.ఎల్.ఆర్ సోమేశ్వరరావు, నందివాడ, గుడ్లవల్లేరు, పెదపారుపూడి ఎస్సైలు కె.శ్రీనివాసు, ఎన్.వి.వి సత్యనారాయణ, పి.వి. ప్రవీణ్‌కుమార్ రెడ్డిలు తదితరులు పాల్గొన్నారు.

**మెగా హెల్త్ క్యాంపు.. :** అగ్నిమాపక వారోత్సవాలు ముగింపు సందర్భంగా స్థానిక అగ్నిమాపక కేంద్రంలో ఈవిఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఈ. శ్రీనివాసరావు సౌజన్యంతో ఈవిఆర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో గుడివాడ అగ్నిప్రమాద శాఖ సిబ్బందికి మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ మెగా క్యాంపులో పాల్గొన్న ప్రముఖ న్యూరోసర్జన్ డాక్టర్ ఈ. రాజ్యలక్ష్మి, ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ రాజేంద్ర, మరియు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ధరణిని కాపాడి జీవ జాతిని రక్షించుకుందాం!

### -11వ అదనపు జిల్లా న్యాయమూర్తి సుబ్రహ్మణ్యం



**గుడివాడ,ఏప్రిల్ 21 (వార్తాప్రభ) :** ఈనెల 22వ తేదీన ధరిత్రి దినోత్సవం ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే కార్యక్రమమని, దీనికే ఇంటర్నేషనల్ మదర్ ఎర్త్ డే అని కూడా అంటారని మరియు పర్యావరణ పరిరక్షణ గురించి ప్రజలందరికి అవగాహన కలిగి ఉండాలని ది చైర్మన్ మరియు పదకొండవ అదనపు జిల్లా న్యాయమూర్తి మండల న్యాయ సేవాధికార కమిటి, గుడివాడ శ్రీ జి. సుబ్రహ్మణ్యం గారు ఒక ప్రకటనలో తమ వంతు బాధ్యతగా తెలియజేశారు. 2025 ధరిత్రి దినోత్సవం యొక్క అధికారిక ఇతివృత్తం "మన శక్తి, మన గ్రహం". పర్యావరణానికి హాని కలిగించే, గ్రహాల నాశనానికి దారి తీసే కాలుష్యం, గ్లోబల్ వార్మింగ్, అటవీ నిర్మూలన వంటి అంశాల మీద ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, భూమిపై ఉన్న వనరుల పట్ల మరియు స్థిరమైన పద్ధతుల పట్ల బాధ్యతాయుతంగా ఉండాలని, పరిశుభ్రమైన మరియు ఆరోగ్యకరమైన భూమి కోసం కృషి చేయాలని అలాగే ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు ప్రయత్నం చేయాలని తెలిపారు.

## వాసవీ క్లబ్ వనిత విదర్భపురి అధ్యక్షురాలు లక్ష్మీ సురేఖకు

- పితృవియోగం మరియు నేత్రాల సేకరణ..



**గుడివాడ,ఏప్రిల్ 21 (వార్తాప్రభ) :** వాసవి క్లబ్ వనిత విదర్భపురి అధ్యక్షురాలు చలువాది లక్ష్మీ సురేఖ ఆదివారం రాత్రి తన తండ్రిగారైన కొణిజేటి వెంకట సుబ్బారావు (70॥) సం నిడదవోలు గ్రామంలో వృద్ధాప్యంతో స్వర్గస్తులైనారు. నేత్రదానం యొక్క ప్రాముఖ్యత తెలిసిన లక్ష్మీ సురేఖ ఎల్వి ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ టెక్నీషియన్స్ ద్వారా కార్నియాలను సేకరించడం జరిగింది. ఈ కార్నియాల ద్వారా మరో ఇరువురికి చూపు వస్తుందని ఆమె తన కుటుంబ సభ్యులకి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు మరియు స్నేహితులు పాల్గొన్నారు. ఇంతటి మహత్తర కార్యక్రమాన్ని నిర్వహించిన లక్ష్మీ సురేఖను వాసవి క్లబ్ నేతలు తాతా రజనీకుమారి, నూకల లక్ష్మీ శివ జ్యోతి, శేగు బాబిత, రవ్వ గిరిజ, కటకం శ్రీ మహాలక్ష్మి, జిల్లా సుధారాణి, గాదే మోహన్ బాబు, చిట్టూరి శ్రీనివాసరావు, కన్యక పరమేశ్వరి దేవస్థానం అధ్యక్షులు జవ్వాజి గంగరాజు, ఆర్యవైశ్య కళ్యాణమందరం నిర్వాహకులు పోకూరి మోహన్‌రావు తదితరులు చరవాణి ద్వారా అభినందనలు మరియు సంతాపం తెలియజేశారు.

## అంగన్వాడీ కేంద్రం లో ఏడవ పౌష్టికాహార పక్షోత్సవాలు....



**పెనుగంచిప్రోలు,ఏప్రిల్ 21 (వార్తాప్రభ) :** ఐసిడిఎస్ చిల్లకల్లు ప్రాజెక్టు సిడిపిఓ లక్ష్మీ భార్గవి, ఏ సి డి పి ఓ నాగమణి, ఆదేశాల మేరకు సూపర్వైజర్ ఉషారాణి ఆధ్వర్యంలో పెనుగంచిప్రోలు గ్రామంలో 12వ అంగన్వాడి కేంద్రం నందు ఏడవ పౌష్టికాహార పక్షోత్సవాలు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా గర్భవతులకు, బాలింతలకు ప్రతి రోజు వ్యాయామం చేసుకోవాలని వాళ్ళ జీవన శైలిని ప్రోత్సహించటం జరిగింది.అంగన్వాడి కేంద్రంలో పండ్లు మరియు కూరగాయల దినోత్సవం, పిల్లలు మరియు కుటుంబాలు ఆరోగ్యకరమైన స్నాక్స్ తెచ్చుకుని పంచుకోవాలని ప్రోత్సహించడం జరిగింది.కమ్యూనిటీలో టెలివిజన్ మొబైల్ ఫోన్లు మొదలైన వాటితో గడిపే సమయాన్ని తగ్గించడం వారు ఎక్కువ సమయాన్ని బహిరంగ ఆటలు లేదా కుటుంబాలలో, శారీరక కార్యక్రమాలతో గడపటం పై వారికి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గర్భవతులు, బాలింతలు, ఎమ్మెస్కేలు, ఆశాలు అంగన్వాడి కార్యకర్తలు, అత్తలు, ప్రీస్కూల్ పిల్లలు, పాల్గొన్నారు.

## ఖో-ఖో అభివృద్ధికి మడకా కృషి అనిర్వచనీయం..

- స్టేడియం కమిటీ ఉపాధ్యక్షులు యలవర్తి



**గుడివాడ,ఏప్రిల్ 21 (వార్తాప్రభ) :** జాతీయ స్థాయిలో ఖో-ఖో క్రీడను అబివృద్ధిపరచి, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఎందరో క్రీడాకారులను తయారుచేసిన ఘనత అంతర్జాతీయ ఖో-ఖో రిఫరీ మడకా ప్రసాద్‌కు దక్కుతుందని ఎన్‌టిఆర్ స్టేడియం కమిటీ ఉపాధ్యక్షులు యలవర్తి శ్రీనివాసరావు కొనియాడారు. స్థానిక ఎస్.పి.ఎస్ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఖో-ఖో కోచ్ మడక ప్రసాద్ పదవీ విరమణ అభినందన సభ జరిగింది. ఈ సందర్భంగా యలవర్తి మాట్లాడుతూ వ్యాయామోపాధ్యాయునిగా మడకా ఎందరో ఖో-ఖో క్రీడాకారులను ప్రోత్సహించారని, ఎన్‌సిసి అధికారిగా విశిష్ట సేవలందించారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలు చేరేలా చేసిన కృషి మరువలేనిదన్నారు. విద్యతో పాటు క్రీడలకు సమ ప్రాధాన్యతనిచ్చారన్నారు. జనసేన ఇన్‌చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ మాట్లాడుతూ ఖో-ఖో, ఎన్‌సిసిల పట్ల విద్యార్థుల్లో ఆసక్తి కలిగించేలా మడకా విశేష కృషిచేశారన్నారు. ముఖ్యంగా పాఠశాల స్థాయిలో ఎందరో ఖో-ఖో ఆటల పట్ల ఆకర్షితులని చేసివారిని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టారన్నారు. రాష్ట్రం నుండి అంతర్జాతీయ రిఫరీగా పనిచేసారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డా॥ పొట్లూరి వంశీమోహన్, జనసేన పార్టీ నాయకులు సాయన్ రాజేష్, పలువురు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మిట్టగూడెం రోడ్డు బాగు చేయండి మహాప్రభు



**విస్సన్నపేట,ఏప్రిల్ 21 (వార్తాప్రభ) :** తాతకుంట్ల మిట్టగూడెం రహదారిలో రోడ్లు దెబ్బతినడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని సామాజిక కార్యకర్త కొక్కిరిగడ్డ వెంకటేశ్వరరావు తమ ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు నిర్మాణాలు త్వరగా చేయాలని ఆయన విజ్ఞప్తి కోరుతున్నాం అన్నారు.

## కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ మజ్జాడ నాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా సిఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు





**గుడివాడ,ఏప్రిల్ 21 (వార్తాప్రభ) :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు యొక్క పుట్టినరోజు వేడుకలు కళింగ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ మజ్జాడ నాగరాజు ఆధ్వర్యంలో 30 వార్డ్ ధనియాల పేటలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా తెలుగుదేశం నాయకులు డా॥ గోర్జి సత్యనారాయణ పాల్గొని కేక్ కటింగ్ చేసారు. తరువాత 2024 సెప్టెంబర్ లో వరదల సమయంలో అత్యంత అద్భుతంగా పనిచేసిన 29వ సచివాలయం శానిటరీ, ఎన్విరాన్మెంట్ సెక్రటరీ రామారావు ని సత్కరించి, మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు గోర్జి సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్ వసంతవాడ దుర్గారావుల చేతుల మీదుగా వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ క్రమంలో డా॥ గోర్జి సత్యనారాయణ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా ఇలాంటి మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన మజ్జాడ నాగరాజుని అభినందించారు. 30వ వార్డును అన్ని రకాలుగా అభివృద్ధి చెందాలన్న ఆకాంక్ష మరియు వార్డు సమస్యలపై అవగాహన కలిగిన వ్యక్తి నాగరాజు ఇలాంటి మంచి కార్యక్రమాలు మరెన్నో చేయాలి అని వసంతవాడ దుర్గారావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెరిక సాధికారిక రాష్ట్ర కమిటీ సభ్యులు రామ్‌దేని వేణుబాబు, దేవాది నాగేశ్వరరావు, అజయ్, లలిత కుమారి, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలోనే మురుగు డ్రైన్స్ తవ్వకాలు ప్రారంభించాలి - కిసాన్ కాంగ్రెస్ డిమాండు



**అమలాపురం,ఏప్రిల్ 21 (వార్తాప్రభ) :** అంబేద్కర్ కోనసీమ జిల్లాలో మురుగు పోయే డ్రైన్స్ ఈవేసవి లోనే తవ్వించాలని డిమాండు చేస్తు రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు కామన ప్రభాకర రావు ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరు కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. మే జూన్ నెలల్లో నే పూడిక తీయడం తవ్వడం వంటి పనులు చేపట్టాలని డిమాండు చేసారు. వర్షాలు పడితే పనులు జరగవని రైతులు నష్ట పోకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని డిమాండు చేసారు. అనంతరం కలెక్టరు కార్యాలయంలో వినతి పత్రం అందజేసారు. ఈ కార్యక్రమంలో యార్లగడ్డ రవీంద్ర చీకట్ల అబ్బాయి అయితాబత్తుల సుబాషిణి పెన్మెత్స జగ్గప్పరాజు వడ్డీ నాగేశ్వరరావు మాచవరపు శివన్నారాయణ డాక్టర్ దేవరపల్లి రాజేంద్రబాబు వంటెద్దు బాబి బిజె వి రెడ్డి బాబు మహబూబ్ షకిలా దేసినీడి ఉదయభాస్కర రావు గోడి భాస్కరరావు ఏలేశ్వరం రాధాకృష్ణ రాయుడు వెంకట రమణ అప్పన రామకృష్ణ మొల్లేటి వెంకటేశ్వరరావు సంగీత సత్యనారాయణ, నెల్లి వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు .

## వరసిద్ధి వినాయకుని పూజలలో పాల్గొన్న ఎమ్మెల్యే



**నందిగామ,ఏప్రిల్ 21 (వార్తాప్రభ) :** మండల పరిధిలోని కొత్త కంచల గ్రామంలో గల శ్రీ వరసిద్ధి వినాయక దేవాలయ ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమంలో భక్తజన బృందం గ్రామస్తులు మరియు కూటమి నేతలతో కలిసి ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. ఆలయ అర్చకులు అర్చకులు ఎమ్మెల్యేను సాధారణంగా ఆహ్వానించి ప్రత్యేక పూజలు జరిపించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీరంకి వీరస్వామిన్ గ్రామస్తులు తదితర నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షులుగా కామన అభినందనలు తెలిపిన పార్టీ శ్రేణులు



**అమలాపురం,ఏప్రిల్ 21 (వార్తాప్రభ) :** రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షులుగా నియమితులై మొదటిసారి అమలాపురం విచ్చేసిన కామన ప్రభాకరరావును కాంగ్రెస్ పార్టీ నాయకులు కలుసుకొని అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కేకేసి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వంటెద్దు బాబి మాట్లాడుతూ పిసిసి అధ్యక్షులు షర్మిలమ్మ మీకు తగిన పదవి కట్టబెట్టారని మీలాంటి సీనియర్లే ఈ పదవికి న్యాయం చేయగలరని మీ ద్వారా రాష్ట్రంలో రైతన్నలకు న్యాయం జరగాలని రైతులకు ఉన్న సమస్యలు తీర్చే విధంగా మీరు పోరాటం చేయాలని మీ పోరాటంలో మా సహాయ సహకారాలు మీకు సంపూర్ణంగా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అభినందనలు తెలిపిన వారిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏఐసిసి మెంబర్ చీకట్ల అబ్బాయి,జగ్గప్ప రాజు, యార్లగడ్డ రవీంద్ర, అమలాపురం కో-ఆర్డినేటర్ అయితాబత్తుల సుభాషిని, కిసాన్ సెల్ రాష్ట్ర కన్వీనర్ దేశినీడి భాస్కరరావు, కేకేసి జిల్లా అధ్యక్షులు నీతుపూడి బాల సత్యనారాయణ, అప్పన శ్రీరామకృష్ణ, మాచవరపు శివన్నారాయణ, పోలిశెట్టి హరిబాబు, సంగీతం సత్యనారాయణ, ఏలేశ్వరపు రాధాకృష్ణ, సుగ్గు ప్రసాద్, దేవరపల్లి రాజేంద్రబాబు, బి.ఏ.జె.రెడ్డిబాబు, చిట్టాల జోగేశ్వరరావు, మీసాల బాబి, మొల్లేటి వెంకటేశ్వరరావు,కుడిపూడి శ్రీనివాసరావు,మహబూబ్ షకీలా,భాస్కర్ రావు, వాండ్రాసి దుర్గారావు, దొరబాబు,బత్తుల సురేష్ బాబు, సుబ్రమణ్య శర్మ, భాస్కర్ రావు,నెల్లి వెంకటరమణ,ఆదుర్తి నారాయణ,గండిపూడి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు - ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్



**కృత్తివెన్ను,ఏప్రిల్ 21 (వార్తాప్రభ) :** కార్పొరేట్ స్కూల్ లకు దీటుగా ప్రభుత్వ స్కూళ్లను తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థి సాంకేతికతను అందిపించుకోవాలని పెడన నియోజవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు. సోమవారం నాడు వివిధ ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులు ఫర్నిచర్ ను అందజేసిన ఆయన ఈ విధంగా అన్నారు. బంటుమిల్లి మండలం మల్లపరజుగుడెం హైస్కూల్ కి 1 లక్ష 31 వెయ్యి 200 రూపాయలు, పెదతుమ్మిడి జడ్పీహెచ్ స్కూల్ కు 2 లక్షల 1 వెయ్యి 700 రూపాయలు,ముంజులూరు జడ్.పి.హెచ్ స్కూల్ కు 4 లక్షల 27 వేల 750 రూపాయలు విలువ గల ఫర్నీచర్ ను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు అవసరమైన ఫర్నిచర్ ను డెక్కన్ ఫైన్ కెమికల్స్ కంపెనీ సహకారంతో పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ఇవ్వడం జరిగింది .. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ.... విద్యారులు అందరూ కష్టపడి బాగా చదువుకోవాలని, మన జీవితాల్లో వెలుగులు నిండాలి అంటే ఒక విద్యతోనే సాధ్యమని తెలిపారు. ఇప్పుడు మొత్తం డిజిటల్ గా మారిపోయిందని, రాబోయే కాలం మొత్తం డిజిటల్ యుగంగా మారిపోతుందన్న తెలియజేసారు... ఈ కార్యక్రమంలో, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కూనపురెడ్డి వీరబాబు, డి సీ చైర్మన్ బొర్రా కాశి, భూపతి రమేష్, బొల్లా శీను, దుసనపూడి సుబ్బయ్య, ఉప్పల వెంకటరామయ్య, దూసనపూడి అవతారం , మరియు కూటమి నాయకులు కార్యకర్తలు అధికారులు గ్రామస్తులు అభిమానులు పాల్గొన్నారు....



ఆదివారం ఫిబ్రవరి 20వ తారీకు సాయంత్రం ఐదు గంటల 30 నిమిషాలకు కరుణావృద్ధాశ్రమం నందు వృద్ధమాతలకు బి.పి., షుగర్ మరియు ఆరోగ్య సమస్యల మీద అవగాహన కల్పిస్తూ డాక్టర్ కోలా వెంకటేశ్వరావు గారిచే పరీక్షలు ఉచితముగా చేయడం మరియు వృద్ధులకు మందులు మరియు పండ్లు ఉచితముగా పంపిణి గావించారు. ఈ కార్యక్రమమునకు ది గుడివాడ వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డి.వి .సత్యనారాయణ, సెక్రటరీ ఎం. లక్ష్మీనారాయణ రెడ్డి, ట్రెజరర్ సెల్వది మోహన్ రావు, డిప్యూటీ గవర్నర్ పామర్తి కేశవరావు, జిల్లా ట్రెజరర్ ఎం. నారాయణ రెడ్డి, వీరశేఖర్, డాక్టర్ కోలా వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొని జయప్రదం చేసినారు.

-గుడివాడ,ఏప్రిల్ 21 (వార్తాప్రభ) :

## ఉపాధి కూలీలకు పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలి



**కోడూరు,ఏప్రిల్ 21 (వార్తాప్రభ) :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో గత నాలుగు నెలలుగా పెండింగ్లో ఉన్న బకాయిలను వెంటనే చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం కోడూరు మండల కార్యదర్శి పోలాబత్తిని మోహన్ రావు డిమాండ్ చేశారు. సోమవారం కోడూరు మండల పరిధిలోని విశ్వనాథపల్లి, పిట్టలంక, సాలెంపాలెం గ్రామాలలో పర్యటించి ఉపాధి హామీ పథకంలో పనిచేసే కార్మికులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ పథకంలో పనిచేసే కార్మికులకు 200 రోజులు పని దినాలు కల్పించాలని, రోజుకు 600 రూపాయలు వేతనం ఇవ్వాలని, పనిముట్లు మరమ్మత్తులు చేయించుకోవడానికి అదనంగా డబ్బులు ఇవ్వాలన్నారు. వేసవి తాపాన్ని దృష్టిలో దృష్టిలో ఉంచుకుని పనిచేసే కార్మికులకు ప్రతిరోజు మజ్జిగ పంపిణీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కొప్పనాతి తాతయ్య తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీలకు సామూహిక శ్రీమంతాలు



**కంకిపాడు,ఏప్రిల్ 21 (వార్తాప్రభ) :** మండల కేంద్రమైన కంకిపాడులో ఎంపీడీవో కార్యాలయం నందు పోషణ్ పక్వాడ ప్రోగ్రాం లో భాగంగా మండల స్థాయిలో గర్భిణీ స్త్రీలకు సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తాహసిల్దార్ భవనారాయణ, ఇంచార్జ్ ఎంపీడీవో బసవయ్య, సిడిపిఓ కె బేబీ సుకన్య, పి.హెచ్.సి డాక్టర్ నికిత, ఉప సర్పంచ్ రాచూరి చిరంజీవి పాల్గొని అక్షింతలతో ఆశీర్వదించారు. ఈ సందర్భంగా సిడిపిఓ బేబీ సుకన్య మాట్లాడుతూ ఈనెల 8వ తేదీ నుండి 22వ తేదీ వరకు నిర్వహిస్తున్న పోస్టాహార పక్షోత్సవంలో భాగంగా సామూహిక శ్రీమంతాలు నిర్వహించామన్నారు. డాక్టర్ నికిత మాట్లాడుతూ పిల్లల్లో వచ్చి ఉపకాయం గురించి వివరించి, గర్భిణీలు బాలింతలకు తల్లిపాలు యొక్క ప్రాముఖ్యత రక్తహీనత గురించి వివరించారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఎలమంచిలి కిషోర్ 25 మంది గర్భిణీ స్త్రీలు శ్రీమంతాలకు పసుపు చీరాల అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకురాలు శివపార్వతి, నీరజ, సూపర్వైజర్ అన్నామని, అంగనవాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

